వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 7, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

## మంత్రి హరీష్‌రావును సన్మానించిన ఎర్రబెల్లి



16లో..

# కాంగ్రెస్ పాలన వస్తేనే ప్రజలకు సుఖశాంతులు

దేవతల సన్నిధి నుండి పాదయాత్ర ప్రారంభం

- కేసీఆర్ పాలనను తరిమికొట్టేది ప్రజలే ...!!
- పసరా రోడ్డు షోలో ప్రజలకు అభివాదం
- కుటుంబపాలనలో అన్ని రకాలుగా దోపిడి
- రాష్ట్రాన్ని 15 ఏండ్లుగా అప్పుల కుంపటిగా మార్చిన వైనం
- రాష్ట్రాన్ని పరిపాలించి కేసీఆర్ దేశాన్ని ఏలుతాడా ..?
- బూటకపు వాగ్దానాలతో పబ్బం గడుపుతున్న కేసీఆర్
- తాడ్వాయిలో కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం
- మేడారం సమ్మక్క సారలమ్మల దర్శనం



2 లో..



తాడ్వాయి, ప్రభాతవార్త :

కేసిఆర్ పాలనను తరిమికొట్టేది ప్రజలేనని, ఆ సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి అన్నారు. పాదయాత్రలో భాగంగా తాడ్వాయి నుండి మేడారం సందర్శించారు. తాడ్వాయిలో మేడారం ఆర్చి గేటు దగ్గర సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర, సీనియర్ నాయకుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో పూలమాల ఇచ్చి ఘనస్వాగతం పలికారు. కామారం సర్పంచ్ రేగా కళ్యాణం ఆధ్వర్యంలో మహిళా సంఘాలు మంగళ హారతులను పట్టారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ నాయకులు రేవంత్‌రెడ్డిని ఘనంగా స్వాగతించారు. అనంతరం మేడారం సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మక్క సారలమ్మ పూజారులు, ఎండోమెంట్ అధికారులు, పోలీసు అధికారులు ఘనస్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మలకు పూజలు చేసి మొక్కులు సమర్పించారు.

## ప్రజల ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి



16లో..

ములుగు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

ప్రజల ఆర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, వై.వి గణేష్ లతో కలిసి సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూ సంబంధిత రెవెన్యూ సమస్యలు 10, ఇతర శాఖలకు సంబంధించిన అర్జీలు 1 స్వీకరించారు.

# ఆగని అత్యాచారాలు

- గ్రేటర్లో మైనర్ బాలికలపై పెరుగుతున్న అత్యాచారాలు
- సి.సి కెమెరాల నడుమ చితికి పోతున్న బాలికలు
- నగరం నడివీదుల్లో ఆడిపిల్లలపై జరుగుతున్న దాడులు
- భయాందోళన చెందుతున్న ఆడపిల్లల తల్లిదండ్రులు





వివరాలు 2 లో..

వరంగల్ క్రైం, ప్రభాతవార్త :

వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైంబ్రాంచ్, ట్రాఫిక్ విభాగం. స్పెషల్ బ్రాంచ్, మహిళా ఠాణాలు, షీ టీం డిపార్ట్ మెంట్, ప్రత్యేక నిఘా విభాగం ఇలా యాభై వరకు పోలీస్ స్టేషన్లు, వేలాది మంది పోలీస్ అధికారులు సిబ్బంది, లక్షవరకు సిసి కెమెరాలు నిత్యం అప్రమత్తంగా ఉంటున్నాం అంటున్న పోలీస్ ఉన్నతాధికారులు సంచరిస్తున్న గ్రేటర్ వరంగల్ మహానగరం నడి వీధుల్లోనే ఆడపిల్లలపై మైనర్ బాలికలపై అత్యాచారాలు జరుగుతున్నాయి.

# కాంగ్రెస్ పాలన వస్తేనే ప్రజలకు సుఖశాంతులు

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం మేడారం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో భారీగా కదిలివచ్చిన ప్రజలతో పాదయాత్రను ప్రారంభించారు. నార్లాపురం మీదుగా ప్రాజెక్టు నగర్‌కు చేరుకుని తప్పమంచ వద్ద విశ్రాంతి తీసుకుని భోజనం చేశారు. అనంతరం అక్కడి నుండి వేలాదిమంది ప్రజల నడుమ పసరా చేరుకున్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రలో అడుగు అడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

**దొంగల పాలన రాష్ట్రంలో నడుస్తుంది**

రాష్ట్రంలో దొంగల పాలన నడుస్తుందని రేవంత్‌రెడ్డి దుమ్మెత్తిపోశారు. పసరా రోడ్డు షోలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పదేండ్ల కాలంలో అన్ని వర్గాల ప్రజలు విసిగి పోయారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, అమ్మపోతే అడవి కొనపోతే కొరివి అనే చందంగా మారిందన్నారు. పేద ప్రజలు కూలీ నాలీ చేస్తేనే కుటుంబం గడిచే విధంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు టిఆర్ఎస్ పార్టీ పాలనను తెలుసుకుని గుణపాఠం చెపితేనే కేసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడతాయని అన్నారు. అంతేకాకుండా పసరా రోడ్డు షోలో అన్ని వర్గాల ప్రజలు రోడ్లపై గుమి కూడడంతో భవనాలపై ఎక్కి చూడడంతో ప్రజలు తనను హర్షధ్వానాలు వ్యక్తం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల్లో ఎప్పటికి అభిమానం ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకువస్తానే ప్రజలు సుఖశాంతులతో ఉంటారని అన్నారు.

**రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయం**

ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అధికారంలోకి రావడం ఖాయమని రేవంత్‌రెడ్డి అన్నారు. పసరాలో నిర్వహించిన రోడ్డు షోలో జాతరను తలపించిన విధంగా ప్రజలు ఆదరించడం తనకు, తమ వెమ్మటి వచ్చిన ములుగు ఎమ్మెల్యే సీతక్కకు, రాష్ట్ర, జిల్లా నాయకులకు పట్టలేని ఆనందం కలిగిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర, సీనియర్ నాయకులు లచ్చు పటేష్, ఎన్‌సీసీ కార్యవర్గ సభ్యులు పైడాకుల అశోక్, జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి, మండల నాయకులు పాక సాంబయ్య, తౌలి సంపత్, సాక రాజేందర్, పీరీల వెంకన్న, రంగనబోయిన జగన్, గౌని మధు, సీనియర్ నాయకులు ఎం.డీ ముజాఫర్ హుస్సేన్, ఇందారపు లాలయ్య, సిద్ధిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ కోడి సతీష్‌కుమార్, పాలకుర్తి రవీందర్, బత్తిని రాజు,పుల్లూరి నాగార్జున, ఎల్పీరాము, లంజపల్లి రాంబాబు, మర్రి నరేష్‌కుమార్, పాల్గొన్నారు.

# ఆగని అత్యాచారాలు

(మొదటి పేజీ తరువాయి..)

గతానికి భిన్నంగా ఈ యేడాది కాలంలోనే ఐదు పదులకు చేరుకున్న రేప్స్, గ్యాంగ్ రేప్స్, కాడ్నాప్ ఘటనలు చోటు చేసుకోవడంతో నగరంలో భయానక వాతావరణం చోటు చేసుకుంటుంది. సంఘటనలు జరిగాక పోలీస్ స్టేషన్ వరకు వచ్చి ఫిర్యాదు చేసిన వారి సంఖ్య ఇలా ఉండగా ఇక పరువు పోతోందని ప్రాణాలు పోతాయని మరే ఇతర కారణాల వలన స్టేషన్ గడప తొక్కని ఘటనలు ఎన్ని ఉన్నాయో అన్నది ప్రశ్నార్ధకంగా మారుతుందని నగర వాసుల్లో చర్చ జరుగుతోంది. ఇందులో దళిత మహిళలు మైనర్ బాలికలు కావడం నగర వాసులను సామాజిక వేత్తలను మేధావులను ప్రజా సంఘాలను వేదిస్తున్న సమస్య.

**మైనర్ బాలికలే టర్గెట్:**

ఈ యేడాది కాలంలో జరిగిన అత్యాచారాల్లో అదికంగా మైనర్లే కావడం నగరంలోని పోలీస్, రాజకీయ వాణిజ్య వ్యాపార అన్నిరంగాల్లో కలవరం సృష్టిస్తోంది అనడంలో ఎలాంటి సందేహం లేకుండా పోతోంది. గ్రేటర్ వరంగల్‌లోనే సభేదారి, హసన్ పర్తి, హన్మకొండ, కాజీపేట, మిల్స్ కాలనీ, ఏనుమాముల మట్టెవాడ, ఇంతెజార్ గంజ్, దర్మాసాగర్, కెయుసి ఇలా ఒకటి అర వదిలేస్తే కమీషనరేట్ పరిధిలోని ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ఇలాంటి కేసులే నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి ఘటనలకు గురై మోసపోయిన అమ్మాయిలు జ్యువెనెల్ హోంమ్స్, స్వచ్ఛంద సంస్థల్లో, భరోసా కేంద్రాల్లో బందువుల మధ్య సన్నిహితుల నడుమ ఎన్నో రకాలుగా మానసిక క్షోభకు అవహేళనకు నిరాశ నిస్పృహలకు గురౌతున్నారు. ఎవరికి చెప్పుకోలేక సమాజంలో ఇమడ లేక కెనాలల్లో హస్టల్ రూముల్లో ఎవరూ లేనప్పుడు ఇండ్లల్లో ఆత్మహత్యలకు బలి అవుతున్నారు. ఎవరో చేసిన తప్పులకు ఎవరో మూల్యం చెల్లిస్తూ ఇంటికి సమాజానికి దేశానికి గర్వకారణం అవుతున్న మహిళలు వివక్షకు గురి కావడం సమాజాన్ని కలవర పరుస్తోంది.

**లోపం ఎక్కడ జరుగుతోంది:**

ఆడపిల్లలపై జరుగుతున్న హత్యాచారాలు దాడులు తల్లిదండ్రులు తమ తమ సంసార జీవితాల్లో బీజీగా ఉండడం తమ పిల్లలను పట్టించుకోక పోవడం ఒక కారణం అయితే, స్కూల్ కాలేజి ఉద్యోగం చేసే క్రమంలో లోకం పోకడలకు వ్యసనాలకు బానిసై కొన్ని సందర్భాల్లో బలహీన పడడం మరో కోనంగా కనిపిస్తుంది, కామంతో కళ్లు మూసుకుని పురుష అహంకారంతో మరి కొందరూ అవకాశాలకు అనుగునంగా కొందరూ కావాలని వెంటపడి అడ పిల్లలను వేధనలకు గురి చేసే వారు మరి కొందరుగా కనిసిస్తున్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం కొంత కారణం అయితే సమాజం కనీస సామాజిక భాధ్యత కోల్పోవడం మరో కోణంగా కనిపిస్తుంది. నగరంలో రాత్రిల్లు నగర శివారుల్లో, హాస్టల్ కూడల్లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిల అబ్బాయిల మీటింగులు తప్పులు ఇలా తప్పిదాలు ఎక్కడ ఎలా జరిగినా ఇంటికి వెలుగైన ఆడపిల్లలు అఘాయిత్వాలకు వంచనకు గురి కావడం సమాజానిన వణికిస్తోంది. ఏది ఏమైనా మహిళలపై మైనర్ బాలికలపై జరుగుతున్న దాడుల నుండి కాపాడాల్సిన గురుతర భాధ్యత అందిరిపై ఉందని రౌడీలపై రౌడీ షీటర్లపై భూకబ్జాదారులపై కోరడా ఝిలిపిస్తున్న వరంగల్ పోలీస్ బాస్ మహిళలపై ప్రత్యేక దృష్టి సారించి ఝులాయి, అల్లరి మూకలు, ఆకు రౌడీల ఆట కట్టించాలని నగర ప్రజలు, అమ్మాయిల తల్లిదద్రులు, మహిళా సంఘాలు కోరుతున్నారు.

# దివ్యాంగ విద్యార్ధులకు ఎటువంటి సమస్యలు తలెత్తవద్దు

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన వికాసం పాఠశాలల్లో చదువుతున్న చెవిటి, మూగ చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి, వారికి ప్రత్యేకమైన మెటీరియల్ ద్వారా వారికి సరైన పద్ధతిలో విద్యాబోధన చేయించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రు సంబంధిత ఫ్యాకల్టీలకు సూచించారు. సోమవారం భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న గిరిజన వికాసం పాఠశాలను ఆయన సందర్శించి, విద్యార్థులకు ఏ విధంగా వారికి అర్ధమయ్యే రీతిలో తప్పనిసరిగా చూపుల ద్వారానే సమాజంలో జరుగుతున్న అంశాల గురించి తెలియజేయానలి, వారు తెలుసుకున్న అంశాన్ని తోటి పిల్లలకు సైగల ద్వారానే చెప్పే విధంగా వారిని నిష్ణాతులుగా తయారు చేయాలని అన్నారు. ఈ పాఠశాలలో చేరకముందు వారి పరిస్థితి ఎలా ఉన్నతి చేరిన తర్వాత వారిలో ఎంతవరకు మార్పు వచ్చింది, ఎప్పటికప్పుడు తెలుసుకుని కొత్త కొత్త విషయాలను గోడలపై బొమ్మల ద్వారా వారికి సూచిస్తూ ఉండాలని, వారు తెలుసుకున్నది, లేనిది గమనిస్తూ ఉండాలని అన్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను సంబంధిత హెచ్ఎం పరిశీలిస్తూ ఉండాలని, పిల్లలు ఎవరైనా అస్వస్థతగా ఉంటే వెంటనే వైద్య చికిత్సలు చేయించాలని అన్నారు. అలాగే ప్రతి నెల పిల్లలకి డాక్టర్లతో మెడికల్ చెక్ అప్ చేయిస్తూ ఉండి తప్పనిసరిగా సదరన్ క్యాంపులు నిర్వహించాలని, పిల్లల యొక్క మేధాశక్తి ఎంతవరకు ఇంప్రూవ్ అయింది డాక్టర్ల ద్వారా తెలుసుకుని పిల్లలను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. పాఠశాలలో మంచినీటి సమస్య, పిల్లల స్నానాలకు నీటి సమస్య ఉందని తన దృష్టికి వచ్చిందని, వెంటనే రూ.4,50,000 మంచినీటి కొరకు మంజూరి అయినందున ఆర్ఓ ప్లాంట్ నిర్మాణం తొందరగా చేపట్టాలని, హాస్టల్లో నీరు సరఫరా కొరకు రూ.5లక్షలు మంజూరి చేయడం జరిగినందున వెంటనే పనలు ప్రారంభించి మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని సంబంధిత డిఈకి ఆదేశించారు. అలాగే చెవిటి, మూగ పిల్లలకు ప్రత్యేకమైన గదిలో ఎయిర్‌ఫోన్స్ ద్వారా పాఠాలు బోధించే గదికి రీ సౌండ్ రాకుండా సౌండ్ ప్రూఫ్ బోర్డ్స్ అమర్చాలని, అలాగే గోడలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో కార్టూన్ బొమ్మలు, చదువుకు సంబంధిచిన బొమ్మలు, పెయింటింగ్ ద్వారా తొందరగా వేయించాలని, ఈ యొక్క పనులను సంబంధిత హెచ్ఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులు పూర్తి చేయించుకోవాలని అన్నారు. చెవిటి, మూగ పిల్లలకు ఇంకా ఏమైనా వారికి అవసరమయ్యే సౌకర్యాలు కావాల్సి వస్తే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తనకు సమర్పించాలని వెంటనే అవి సమకూర్చే విధంగా చర్యలు చేపడతామని, పిల్లలకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఏసీఎంఓ రమణయ్య, ఏటిడిఓ నర్సింగ్‌రావు, పాఠశాల హెచ్ఎం అరుణకుమారి, బీఈడీ కళాశాల హెచ్‌డబ్ల్యూఓ అనిత, డిఈ హరీష్, ఫ్యాకల్టీలు కృష్ణవేణి, అరుణ, పద్మ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అమ్మవారి జాతర

**ముత్యాలమ్మవారికి ఉపవాసం చెప్పుటతో "జాతర ప్రారంభం "**

**-జాతర మొదటిరోజు పొలిమేరలు కట్టుట, పుట్టబంగారం తీసుకెచ్చుట**

**-ముత్యాలమ్మవారి జాతరలో అమ్మవారికి ప్రత్యేక పూజలు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతంలోనే అతిపెద్ద జాతరగా పేరుగాంచిన శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర దుమ్ముగూడెం గ్రామంలో ప్రారంభమయ్యింది.



తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవతకు రెండు సంవత్సరాలకు ఒక్కసారి 9 రోజుల పాటు జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో మాఘమాసంను పురస్కరించుకుని అమ్మవారి 22వ జాతర సోమవారం ప్రారంభమయ్యింది. ఈ నెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు అమ్మవారి జాతరను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మొదటి రోజు సోమవారం తెల్లవారుజామున రెండు గంటలకు శ్రీముత్యాలమ్మవారికి ఉపవాసం చెప్పుటతో జాతర ప్రారంభించారు. 11 గంటలకు దుష్టశక్తులు గ్రామంలోకి రాకుండా గ్రామానికి వచ్చే ప్రధాన రహదారులతో శాస్త్రయుక్తంగా పొలిమేరలను కట్టారు. జాతర మొదటి రోజు ఉదయం మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామానికి చెందిన దోసపాటి రాజేష్ కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టువస్త్రములతో అమ్మవారిని అలంకరించారు. మధ్యాహ్నం ఎటపాకకు చెందిన ఏ.వీ.రామారావు కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీరతో మధ్యాహ్న అలంకరణ , సాయంత్రం కేశవపట్నానికి చెందిన వేముల సాంబయ్య జ్ఞాపకార్ధం వారి భార్య సుబ్బమ్మ మరియు కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీరతో పూలమాలలతో అమ్మవారిని మూడు పూటలా అలంకరించారు. జాతర మొదటి రోజున అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. భక్తులు ఇచ్చిన సహకారంతో ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. సాయంత్రం 4 గంటలకు మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్ళి పుట్టబంగారాన్ని తీసుకువచ్చి అమ్మవారికి అఖండ దీపారాధన, పూజాకార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు తాడేపల్లిగూడెం వారిచే గుడ్విల్ ఆల్‌కిస్ట్రా ప్రేక్షకులను అలరించాయి. ఇదిలా ఉండగా జాతర రెండవ రోజు మంగళవారం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా బాలనాగమ్మ వెరైటీ బుర్రకథను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్ధం అమ్మవారి దర్శనం త్వరితగతిన జరిగేలా ప్రత్యేక క్యూలైన్‌ను నిర్మించారు. త్రాగునీరును ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్ పనులను ముమ్మర పరిచారు. దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తును నిర్వహించారు. అమ్మవారి జాతర సందర్భంగా భక్తులు తమ కానుకలను, మొక్కుబడులను దేవాలయ కమిటీకి అందజేసి సహకరించాల్సిందిగా దేవాలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి భక్తులకు విజ్ఞప్తి చేశారు.



# పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**-ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను విరమించుకోవాలి**

**-ఎల్ఐసి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకుల ధర్నా**



**నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తుందని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్ అన్నారు. సోమవారం ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు ఏఐసీసీ సభ్యులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటికరణ చేయడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఎల్ఐసీ ఆఫీస్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు, నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి మాట్లాడుతూ సామాన్యుల కష్టార్జీత పొదుపు ఖర్చుతో తన సన్నిహితులకు, ఎంపిక చేసిన బిలియనీర్లకు లబ్ధి చేకూర్చేలా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో యావత్ దేశం, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, రైల్వేస్, విమానయాలు, పోస్టల్ బ్యాంకులు, బొగ్గుబావులు, విద్యుత్ శక్తి ప్లాంట్లు లాంటి లాభదాయక సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ భారతదేశ ప్రజల నడ్డిని విరుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భారతదేశ భౌగోళిక స్వరూపాన్ని గుర్తించి పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక పరిపుష్టిని చేకూర్చేలా జాతీయ సంపదలుగా పలు ప్రాజెక్టులను ప్రభుత్వ రంగ సంస్థలగా ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. 9 ఏళ్లుగా బిజెపి ప్రభుత్వం ఒకొక్కక్క ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పుతు భారతదేశ ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట, చెన్నారావుపేట, మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్,

**దుగ్గొండిలో....**

రైతులకు సకాలంలో రుణాలు మాఫీ చేసి ఇవ్వాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు అన్నారు. మండల కేంద్రం ఎస్‌బిఐ బ్యాంకు ముందు కాంగ్రెస్ నాయకులు బైటాయించి సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫీలు చేస్తామని చెప్పిన పాలకులు ఇంత వరకు చేయలేదన్నారు. ఒక్క రైతుకు కూడా కొత్త రునాలు మంజూరి చేయలేదన్నారు. రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆస్తులన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబడుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫి చేయకుండా కల్లెబొల్లి మాటలతో పబ్బం గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మ లక్ష్మయ్య, కొలిపాక బిక్షపతి, సాంబయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం




**నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన చిర్ర రాంబాబు, మృతిచెందగా వారి పిల్లలు అనాదలు కావడంతో రాంబాబు చిన్ననాటి స్నేహితులు రూపాయలు 65వేలు ఆర్థిక సహాయం అందజేశారు. నర్సంపేట బ్రాంచి పోస్టు మాస్టర్ దార్ల రాజేందర్ శ్రీకాంత్‌ల సహకారంతో చిర్ర కిర్సీ పేరుమీద సుఖన్య సమృద్ధి యోజన అకౌంట్ ఓపెన్ చేసి డబ్బులు జమ చేశారు. సహాయం అందించిన వారిలో పొదిల్ల కృష్ణ, జమాండ్ల రాజేందర్, రాజేష్‌లు ఉన్నారు. వీరందరు 2000 సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన వారు.

## యువతకు నిరుద్యోగ బృతి ఉత్తిమాటేనా..?



**నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎన్నికల హామీలు అమలయ్యే విధంగా కేటాయింపులు లేకపోవడం సిగ్గుచేటని యువతకు నిరుద్యోగ బృతి ఈ సారి కూడా లేనట్టేనా అని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 25 శాతం పెరిగినప్పటికి కేటాయింపుల్లో మాత్రం అంకెల గారడిని చూపించారన్నారు. రైతులకు రుణమాఫి, రైతుబంధు, వ్యవసాయ అభివృద్ధికి సరిగ్గా నిధులు కేటాయించక పోవడం సరికాదన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు రైతులకు 24గంటల కరెంటు అందడం లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్ నిరుద్యోగులను ఎంతో నిరాష పరిచిందన్నారు.

## డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న దృశ్యం

**మదిర గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలన**



**దుగ్గొండి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

మండలంలోని మదిరె గ్రామపంచాయతీ రికార్డులను ఎంపివో శ్రీధర్‌గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ రికార్డులు పూర్తి స్థాయిలో రాయాలన్నారు. డంపింగ్ యార్డు స్మశానవాటిక పల్లె ప్రకృతి వనం వన నర్సరీ మొక్కలను పరిశీలించారు. సిబ్బంది రిజిస్టర్లను, జీతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంపోస్ట్ తయారి విధానంను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇంటి నల్లా పన్నులు వంద శాతం వసూలు అయ్యే విధంగా చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్రి సునిత, పంచాయతి కార్యదిర్శ ఎస్‌కే.యాస్మిన్‌లు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## భార్య కొడుకుపై కత్తితో దాడి



**నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి తన భార్యతో పాటు కొడుకుపై కూడా కత్తితో దాడి చేసిన సంఘటన సోమవారం మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మిడిగొండ కోటి తన భార్య విజయ, కొడుకు ప్రవీణ్‌లతో కలిసి బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లారు. అక్కడ కుటుంబ పోషణ చేసుకుంటున్న క్రమంలో వీరి భార్య భర్తల మధ్య గడవలు మొదలయ్యాయి. దీంతో హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వచ్చి జీవనం కొనసాగిస్తున్నారు. గ్రామంలో కూడా గత కొంత కాలం నుంచి గొడవలు వస్తూనే ఉన్నాయి. సమస్యలను పరిష్కరించుకోవడం కోసం సోమవారం పెద్ద మనుషుల సమక్షంలో కూర్చొని మాట్లాడుకునే క్రమంలోనే కోటి కూరగాయల కత్తితో భార్య కొడుకులపై దాడికి పాల్పడ్డాడు, కత్తితో భార్యను గొంతును కోయగా కొడుకును చాతిలో పొడిశాడు. వెంటనే వీరిద్దరిని నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరళించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజిఎంకు తరళించినట్లు పోలీసులు తెలిపారు.


## కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేసిన కౌన్సిలర్



**నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

పట్టణంలోని 22వ డివిజన్ సాయి నగర్లో సఖి సెంటర్ ప్రక్కన మరియు అంబేద్కర్ భవన్ ప్రక్కన కల్వర్టుల నిర్మాణం కొరకు సోమవారం ఉదయం 22వ డివిజన్ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ సాధారణ నిధులు లక్ష 25 వేలతో 22వ డివిజన్లో కల్వర్టు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు చిల్లమల్ల గంగాధర్, మల్యాల వంశీ, కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీ అధ్యక్షులు కోయ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బొప్పరాతి సురేందర్, ప్రధాన కార్యదర్శి తోగరు దేవేందర్, యూత్ అధ్యక్షులు జిజుల కార్తీక్, ఉపాధ్యక్షులు సాయి పటేల్, కాంట్రాక్టర్ రాధారపు పైడయ్య, వర్క్ సూపర్వైజర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



**ఖానాపురం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌ను ధ్వంసం చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. బాదితుడు రాములు తెలిపిన వివరాల మేరకు రోజు మాదిరిగానే నాట్ల సమయం కావడంతో పొలాలను దున్ని రాత్రి సమయంలో పొలంలోనే ఉంచి వచ్చానని ఉదయం వెళ్లి చూసే సరికి ట్రాక్టర్ టైరును గొడ్డలితో నరికి బ్యానెట్‌ను ధ్వంసం చేశారని తెలిపారు. బాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

పరకాల వార్త

# రామస్వామి మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**-పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి**

*రాయపర్తి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వర్ధన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండె రామస్వామి మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండె రామస్వామి సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి దయాకర్‌రావు కొండూరు గ్రామానికి చేరుకొని రామస్వామి అంతిమయాత్రలో పాల్గొని పాడె



మోశారు. ప్రార్థీవ దేహానికి నివాళ్లర్పించి మృతుని కుమారుడు తొర్రూరు మున్సిపాలిటీ మాజీ కమీషనర్ గుండెబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహనాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, సర్పంచ్‌లు కర్ర సరిత, రవీందర్‌రెడ్డి, గారె నర్సయ్య, కుక్కల భాస్కర్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, ఎంపిటిసి చిర్ర ఉపేంద్ర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తక్కలపల్లి రవీందర్‌రావు, ఉపసర్పంచ్ కొమ్ము రాజు, బీఆర్ఎస్ నాయకులు చందురాము తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

*రాయపర్తి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని బాలాజీ తండా గ్రామపంచాయతీ పరిధిలోని టేకులతండాకు 96 లక్షలతో నిర్మిస్తున్న నూతన బీటి రోడ్డు పనులను బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, బిల్లా సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బానోతు కౌసల్య, హనుమాన్, కుంచారపు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఏఎన్ఎం మృతి

**-ఉద్యోగి మృతి పట్ల ఆర్‌సిఓ సంతాపం**

*కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళశాలలో గత ఆరు ఏండ్లుగా పొరుగు సేవల సర్వీసు కింద ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న పోరిక పావని(39) శనివారం రాత్రి గుండెపోటుతో ఆకస్మిక మృతిచెందినట్లు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన పావని, తన భర్త సర్దార్‌సింగ్‌తో పాటు కాటారంలో నివసిస్తూ, కళశాలలో భర్త హింది పండిట్‌గా, తాను ఏఎన్ఎంగా విధులు నిర్వర్తిస్తున్నారు. విద్యార్థుల శ్రేయస్సుకై నిరంతరం పాటుపడ్డారు. శనివారం రాత్రి 9గంటల వరకు కూడా కళశాలలో విధులు నిర్వహించారు. వీరి మృతి పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అందరితో కలుపుగోలుగా ఉండే పావని మండలంలో ఎందరికో సుపరిచితులు. వీరికి ఒక కుమారుడు, ఎనిమిదేళ్ల కూతురు ఉన్నారు. ఏఎన్ఎం పావని మృతి పట్ల ఆర్‌సిఓ రాజ్యలక్ష్మీ సంతాపం తెలిపారు. సొసైటీ తరపున అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.20వేలను మృతురాలి భర్త సర్దార్‌సింగ్‌కి ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ జక్కు వీరయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది స్వయంగా వెళ్లి అందజేశారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. పావని మృతి పట్ల కళశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మౌనం పాటించి నివాళులర్పించారు.

## బాధితురాలికి ఎల్ఓసి అందజేత

*కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామానికి చెందిన వావిల్ల గీత బ్రెయిన్ ట్యూమర్‌కు సంబంధించిన చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కోసం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కోరినట్లు తెలిపారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే రూ.1లక్ష50వేలు ఎల్ఓసి మంజూరు బాధితురాలికి నేరుగా శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహాయకులు నాగరాజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హైదరాబాద్‌లో అందజేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబీకులు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**-మంత్రి ప్రశాంత్ రెడ్డిని కోరిన శ్రీధర్‌బాబు**

*కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*



మంథని నియోజకవర్గంలోని భట్టుపల్లి నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వరకు దాదాపు 25కిలోమీటర్ల వరకు రోడ్డు పూర్తిగా గుంతలతో ధ్వంసమై ప్రమాద భరితంగా తయారయ్యాయని పేర్కొన్నారు. అధిక లోడుతో ఇసుక రవాణాకు వేల కొద్ది లారీలతో మంథని నియోజకవర్గం నుండి హైదరాబాద్ తదితర ప్రాంతాలకు తీసుకుపోవడం వలన పూర్తిగా రోడ్లు ధ్వంసమై ప్రమాదభరితంగా మారాయని అన్నారు. ఇసుక మాఫియా ద్వారా నియోజకవర్గంలో చాలా మంది రోడ్డు ప్రమాదాలు ఏర్పడి పసిపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిపారు. ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణంతో పాటు బిటి రోడ్లు మంజూరుకు నిధేలే కేటాయించి ఆధునిక పద్ధతులను ఉపయోగించి త్వరితగతిని పూర్తి చేయాలని రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని హైదరాబాద్‌లో అసెంబ్లీలో కలిసి వినతి పత్రం ద్వారా ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరినట్లు సోమవారం ప్రకటించారు.

## అందత్వ నివారణ కోసమే కంటి వెలుగు

**-రేగులగూడెం సర్పంచ్ దోమ రాహూల్ రెడ్డి**

**-రేగులగూడెంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం**

*కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*

అందత్వ రహిత సాధన కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని రేగులగూడెం సర్పంచ్ దోమ రాహూల్ రెడ్డి అన్నారు. మండలంలోని రేగులగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని అధికారులు, వైద్యాధికారులతో కలిసి సర్పంచ్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలందరికీ కంటి స్క్రీనింగ్, విజన్ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సాధారణ కంటి వ్యాధులకు మందులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హానికరమైన కంటి వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక, వైద్యులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని

**-ఒడిపిలవంచ సర్పంచ్ కోడి రవి కుమార్**

**-ఒడిపిలవంచలో ఉపాధి పనులు ప్రారంభం**

*కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామంలో సర్పంచ్ కోడి రవి కుమార్ సోమవారం ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ రవి కుమార్ మాట్లాడుతూ..గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి కూలీ పనికి తగ్గ వేతనం పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అవర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మపురి మురళి, సీనియర్ మేట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

*కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి చల్ల లక్ష్మీ-జక్కిరెడ్డి దంపతులు రూ.50వేలను విరాళంగా సోమవారం ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులకు అందజేశారు. ఈసందర్భంగా విరాళం అందజేసిన జక్కిరెడ్డి దంపతులను ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కొట్టె శంకరయ్య, జక్కు మొగిలి, కొట్టె శ్రీహరి, చేకుర్తి జల్మయ్య, కొట్టె ప్రభాకర్, బీమల రాజు, గొరోజు రామన్న, గొర్రె కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న చల్ల నారాయణ రెడ్డి

*కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో మారగోని రాజబాబు-లక్ష్మీ దంపతులు కూతురు శ్రీవాణీ-రాజేందర్ నిశ్చితార్థ వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలపై అన్నివర్గాలను ఏకం చేయాలి

**- హాత్‌సేహాత్ జూడో యాత్రలో నాయిని**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

రాష్ట్రంలో బీఆర్ఎస్ కేంద్రంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసేందుకు ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై గళం విప్పేందుకు ఈ జోడి యాత్ర 29వ డివిజన్‌లో హాత్‌సేహాత్ జూడో యాత్రలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 29వ డివిజన్ రామన్నపేటలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరణ చేసి ఆర్యవైశ్య ఫంక్షన్‌హాల్ నుండి పాదయాత్రను మొదలుపెట్టి గాంధీ విగ్రహం, గంగపుత్ర సంఘం, ఎస్సీ కాలనీ మీదుగా బొడ్రాయి వరకు సాగింది. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల చార్జ్‌షీట్‌ను, రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల రూపంలో చేరవేయడం జరిగిందన్నారు. అనంతరం నాయిని మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కన్యకుమారి నుండి కాష్మీర్‌వరకు చేపట్టిన భారత్ జోడో యాత్రను స్పూర్తితో హన్మకొండ జూడో యాత్రకు శ్రీకారం చుట్టామన్నారు.




రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసినందుకు ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలపై గళం విప్పేందుకు ఈ జూడో యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు అంజన కుమార్‌యాదవ్, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, మాజీ కౌన్సిలర్ బుద్దా జగన్, డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ, సిరిమల్ల చెన్నమల్లు, జన్ను పృధ్వి, మమ్మద్ రఫీక్, సౌరం కుమారస్వామి, గొర్రె మహేష్, మిదం అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.




## గత బడ్జెట్‌కి కొనసాగింపు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :



34వేల కోట్లరూపాయలు అదనపు వ్యయంతో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ కొత్తదనం లేకుండా గత బడ్జెట్‌కు కొనసాగింపుగానే ఉందని అర్ధశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ తిరునరి శేషు అన్నారు. కొత్త పథకాల ప్రస్తావన లేకుండా అంకెలు మార్చి కేటాయింపులు పెంచి బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుగా కనిపిస్తుందన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకానికి కేటాయింపులు పెరగలేదని, నిరుద్యోగ భృతి ప్రస్తావన లేకపోగా ఆసరా పెన్షన్లకు రైతురుణమాఫికి , వ్యవసాయానికి పెంచిన నిధులు సంతృప్తికరంగా లేవన్నారు. బీసీల సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించి వారి సంక్షేమాన్ని విస్మరించారన్నారు. ఎస్సీ,ఎస్టీలకు కేటాయించిన నిధులు నీటిపారుదల రంగానికి విద్యారంగానికి కేటాయించిన నిధులు సంతృప్తికరంగానే ఉన్నాయన్నారు.

# లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంను ప్రారంభం



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల అనుసారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 16 జిల్లాల న్యాయసేవాధికార సంస్థల ఆద్వర్యంలో లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంను తెలంగాణ రాష్ట్ర చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ వర్చువల్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ పి.నవీన్‌రావు, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. అనంతరం వరంగల్ హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కే.రాధాదేవి, ఎం.కృష్ణమూర్తి, జిల్లాలోని 10 కోర్టుల భవనములో లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ కార్యాలయమును లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు జె.ఉపేందర్‌రావు, బి.శ్రీనివాసులు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఈ.ఆనందమోహన్, జనరల్ సెక్రటీ శ్రీనివాస్‌గౌడ్, వరంగల్ హనుమకొండ జిల్లాల ఆర్డీవోలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల సహాయక రిజిస్ట్రార్‌గా నరసింహారావు



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సహాయ రిజిస్ట్రార్‌గా డాక్టర్ మండవ నరసింహారావు సోమవారం సాయంత్రం అధికార బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఆర్ట్స్ కళాశాల సహాయక రిజిస్ట్రార్‌గా పనిచేసిన ఎం.కిష్టయ్య విశ్వవిద్యాలయం ఆడిట్ సెక్షన్‌కు బదిలీ అయ్యారు. విశ్వవిదానయలయంలో పబ్లికేషన్స్ సెల్ప్ విభాగంలో పనిచేసే నరసింహారావు ఆర్ట్స్ కళాశాలకు బదిలీచేశారు. డాక్టర్ నరసింహరావు ఇప్పటివరకు కేయూ ఉపకులపతులుగా పనిచేసిన వారందరికి పర్సనల్ సెక్రటరీగా పనిచేశారు. అంతేగాకుండా గతంలో శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి పర్సనల్ సెక్రటరీగా కూడా పనిచేశారు. కళాశాల సహాయక రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన నరసింహారావును కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్నఐలయ్య, వైస్‌ప్రిన్సిపాల్ హనుమంతు, డాక్టర్ అంజన్‌రావు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# జిల్లా పరిశ్రమల ప్రోత్సాహ కమిటి సమావేశం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొంథ:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధ్యక్షతన కన్వీనర్ హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అనుమతుల జారీ గురించి సమీక్షించారు. వివిధ ప్రభుత్వ శాఖల పరిశ్రమల అనుమతులు త్వరితగతిన జారీ చేయాలని ఆదేశించారు. గత నెల వ్యవధిలో 12 పరిశ్రమలు 8.69 కోట్ల పెట్టుబడితో 23 అనుమతులు కోరగా 18 అనుమతులు జారీ జారీ చేయనైదని. ఇందుకుగాను దాదాపు 90 మందికి ఉపాధి కల్పించబడునని, టి-ప్రైడ్ పథకం కింద 5 యూనిట్లకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 31.5లక్షల పెట్టుబడిపై 14.77లక్షల సబ్సిడీ మంజూరి చేయనైదని ఇందువలన పది మందికి ఉపాధి కల్పించనైనదని తెలిపారు. ఈ సమావేశంలో ఉప రవాణా కమీషనర్ పురుషోత్తం, గ్రామీణ, పట్టణ ప్రణాళిక అధికారి రత్నంకుమారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సునీత, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వెంకన్న, ఎల్‌డీఎం శ్రీనివాస్, జోనల్, మేనేజర్ టీఎస్ఐఐసీ సంతోషన, డీపీవో జగదీశ్వర్, పాల్గొన్నారు.



## ఆలస్యం లేకుండా సమస్యలను పరిష్కరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఆలస్యం లేకుండా వెంటనే పరిశీలించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన దరఖాస్తులను డీఆర్‌వో వాసుచంద్ర, డీపీవో జగదీశ్వర్, ఇట్టి దరఖాస్తులను తీసుకొని వీటిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. శాఖల వారిగా వచ్చిన దరఖాస్తులను వారు విభాగాల వారిగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఎండబ్ల్యూవో శ్రీనివాస్, డీడబ్ల్యూవో సబితా, డీఎస్‌వో వసంతలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యమ కళాకారుడికి పురస్కారం

గూడూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన జానపద కళాకారుడు పెరుమాండ్ల శ్రీనివాస్‌ను తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్టస్థాయి ఉత్తమ నంది అవార్డు అందుకునే అవకాశం వరించింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట ఉద్యమ సమయంలో ధూంధాం కార్యక్రమాల్లో పాల్గొన్న శ్రీనివాస్ తన కళల ద్వారా ప్రేరణ కలిగించారు. ఈ సేవలను గుర్తించిన ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక శ్రీనివాస్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈమేరకు హన్మకొండలోని అర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాలలో నిర్వహించిన పురస్కార ప్రధాన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ప్రముఖ కళాకారుల చేతుల మీదుగా శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నంది అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందజేసారు. కాగా ఉద్యమ కళాకారుడిగా తన సేవలను గుర్తించి తనకు పురస్కారం అందజేసినందుకు కళాకారుల ఐక్యవేదిక వారికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## షెడ్యూల్ ప్రకారంగానే డిగ్రీ మొదటిసెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :

ఈనెల 9వ తేదీనుంచి ప్రారంభం కావాల్సిన డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రకటించిన విధంగా యధావిధిగా జరుగుతాయని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి స్పష్టం చేశారు. వివిధ సామాజిక మాధ్యమ వేదికల్లో వస్తున్న కథనాలను ఖండించారు. వివిధ సామాజిక మాధ్యమ వేదికలల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్టరిత్యా చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అన్నదాతలను నట్టేట ముంచుతున్న కేసిఆర్ ప్రభుత్వం

**-హామీలన్ని అటుకెక్కించిన టిఆర్ఎస్ ప్రభుత్వ పాలన**

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్**

**నల్లబెల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

అందరికి అన్నం పెట్టే అన్నదాతలను రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కేసిఆర్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి మండల ఇంచార్జి రేసు శ్రీనివాస్ పేర్కొన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని సోమవారం బస్టాండు కూడలిలో బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షులు రేవూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన రైతు గోస బిజెపి భరోసా అనే అంశంపై ఒక్క రోజు దీక్షా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు ప్రధానంగా కరెంటు కోతలతో పైరులు ఎండిపోయి ఆగం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల బాదలు తీర్చాల్సిన ప్రభుత్వ ఈ సమస్యను గాలికి వదిలేసి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవ హరించడం శోచనీ యమన్నారు. 24గంటల కరెంటు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి కేసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ఎలాంటి కోతుల లేకుండా ఆరు గంటలు ఇచ్చిన పాపాన పోలేదని ఆయన దుయ్యబట్టారు. గత సంవత్సరం జనవరిలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం ఇస్తామని జీవో నెంబర్ 41 పేరుతో రైతులను మోసగించి ఇప్పటి వరకు పరిహారం అందించకుండా కాల యాపన చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడు అటుకెక్కించిందని ఇప్పటి వరకు అమలు చేసినట్లుగా ఏ దాఖలాలు లేవన్నారు. పరిపాలనలో పూర్తిగా టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర రైతులకు 90 శాతం సబ్సిడీతో ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్టు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్లుగా కథలు చెప్పుకోవడం శోచనీయమన్నారు. యూరియా, డీఏపీ, అమోనియా, పోటాష్ ఎరువులపై అధిక మొత్తంలో కేంద్ర



ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని ఆయన గుర్తుచేశారు. ఇప్పటికైనా రైతులకు కనీసం 12గంటలైనా ఎలాంటి అంతరాయం లేకుండా వ్యవసాయ విద్యుత్‌ను సరఫరా చేయాలని లేని పక్షంలో రైతులకు అండగా బిజెపి, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొట్ల పవన్, వల్లె రమేష్, మండల ఉపాధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య, వేముల రాజు, ఎస్టీ మోర్చ ప్రధాన కార్యదర్శి బానోతు శివ, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి రఫి పాషా, నాయకులు హరిబాబు, మల్లారెడ్డి, బిక్షపతి, గణేష్, అశోక్‌రావు, నారాయణ, నాగిరెడ్డి, రాజిరెడ్డి, రామచంద్రయ్య, రవి, ఓదేలు, అశోక్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చెక్కు పంపిణి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బాదిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు సోమవారం చెక్కు పంపిణి చేశారు. గ్రామానికి చెందిన చీనూరు విజయ్ అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యారు. ఈ మేరకు ముఖ్య మంత్రి సహాయనిధి క్రింద దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు గాను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో రూపాయలు 2.50లక్షలు మంజూరి అయ్యాయి. అట్టి చెక్కును బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్‌గౌడ్, సర్పంచ్ ఉప్పరి లక్ష్మి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి మొగిళి రమాదేవి కేశవరెడ్డి, ఉపసర్పంచ్ మేడి వెంకన్న, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, రైతుబంధు కన్వీనర్ లాల్‌సింగ్ చేతుల మీదుగా అందించారు. ఈ



కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బానోతు దేవ్‌సింగ్, బర్ల యాకయ్య, కుండె భద్రయ్య, లింగాల సారంగం, అబ్బదాసి భాస్కర్, వీరస్వామి, కట్టయ్య, నారాయణ, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ గిరిజన తండాల అభివృద్ధిని కోరుతూ బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరి చేసింది. ఇందులో భాగంగానే ఖాదర్‌పేట నుండి



కోరంకుంటతండాకు చెందిన గొల్లపల్లి వరకు మూడున్నర కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూపాయలు కోటి 60లక్షలు కేటాయించింది. ఈ మేరకు గ్రామ సర్పంచ్ బానోతు రమేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్, నర్సంపేట ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు విజేందర్, స్థానిక నాయకులు, లాల్‌సింగ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**నల్లబెల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

ఈ నెల 5న నర్సంపేట పట్టణంలో జరిగిన నేషనల్ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్ షిప్ 2023 పోటీలలో నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ సెకండరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రశంస పత్రాలను అందుకున్నట్లు ప్రధానోపాధ్యాయుడు ఏ.రామస్వామి పేర్కొన్నారు. సోమవారం విద్యార్థులను అభినందించే కార్యక్రమం పాఠశాలలో చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాల నుండి కరాటే పోటీల్లో బరిలోకి దిగిన విద్యార్థుల్లో ఏడో తరగతి బండి దుర్గాప్రసాద్, 8వ తరగతికి చెందిన సట్ల మధురిత, ప్రథమ బహుమతిని సాధించగా 8 తరగతి చదువుతున్న సట్ల భార్గవ్‌కుమార్ ద్వితీయ స్థానాన్ని, కామగాని రమ్యశ్రీ తృతీయ స్థానాన్ని గెలుచుకోవడం అభినందనీయమని క్రీడల్లో కరాటేల్లో మరిన్ని సత్ఫలితాలను సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రశంస పత్రాలను విజేతలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో నూరు శాతం ఫలితాలు సాధించాలి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



రాభోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని నూటికి నూరు శాతం పెరిగేలా విద్యార్థులను సంసిద్ధం చేయాలని డీసీబీఈ సెక్రటరి జీ.కృష్ణమూర్తి, అసిస్టెంట్ సెక్రటరి శ్రీధర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో పదో తరగతి పరీక్షా పత్ర అవగాహన కార్యక్రమాన్ని వారు సోమవారం సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయులకు పరీక్షా పేపర్ పట్ల అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి ఏక మొత్తంలో 10/10 జీపీఏ సాధించుటకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి వారిని ఎక్కువ శాతం చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు ఏ.రామస్వామి, రిసోర్స్ పర్సన్ జీ.అశోక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రతి గ్రామం అభివృద్ధి చెందడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం



**నల్లబెల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం అన్ని వసతులుతో కూడి అభివృద్ధి చెందడమే ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని నల్లబెల్లి జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బజ్జుతండా గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో మంజూరి చేయించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ జాటోతు పద్మా తిరుపతినాయక్, ఎంపిటిసి అజ్మీర లక్ష్మీసౌమ్య అధ్యక్షతన పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని ఆమె గుర్తు చేశారు. ప్రతి గ్రామం అంతర్గత రోడ్ల నిర్మాణంతో పాటు కనీస సౌకర్యాల ఏర్పాటుతో అభివృద్ధి చెందేలా చేయడమే లక్ష్యంగా దేశంలోనే ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్ సారుకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్‌ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, మాజీ సర్పంచ్ జీవ్లా, మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుండ్లపహాడ్, బజ్జుతండా, చిన్నతండా, గ్రామాలకు సరిపడా విద్యుత్ సప్లయ్‌ను అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ శాఖ అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేతో ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించుకోవచ్చు



**దుగ్గొండి ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

విద్యార్థులు కరాటేతో ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించుకోవచ్చని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల విద్యార్థులను సోమవారం అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలను నర్సంపేట పట్టణంలో పద్మశాలి గార్డెన్‌లో చోటోఖాన్, జపాన్ కరాటే దూ ఇండియా హంబు సంస్థ నిర్వాహకులు రచ్చ శ్రీను బ్లాక్ బెల్టు 7వ డాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల విద్యార్థులు పాల్గొని వివిధ భాగాల్లో విజేతలుగా నిలిచారు. వర్షిత్ కటాఫ్ కుముతే విభాగంలో ప్రథమ బహుమతి, గోల్డ్ మెడల్ శ్రీరాం కటాఫ్ విభాగంలో పదో బహుమతి గోల్డ్ మెడల్ సర్టిఫికెట్ సాధించారు. సిద్దార్థ అఖిల్, హర్షత్ కుమార్, రాంచరణ్ ద్వితీయ బహుమతి అఖిల్‌నాని, సాయిచరణ్, లక్ష్మీప్రసాద్, ఈశ్వర్‌చరణ్, హేమంత్, తేజ, కటాస్ విభాగంలో తృతీయ బహమతుల సర్టిఫికెట్లను గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దారుడ్యాన్ని పెంపొందిస్తుందన్నారు. కరాటే మాస్టర్ ఉస్మాన్, ప్రభాకర్, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, రమేష్, కృష్ణమూర్తి, బషీర్, దేవేందర్‌లు పాల్గొన్నారు.

# జీసీసీ ఎక్స్‌గ్రేషియాను తిరిష్కరించిన బాధితులు

**ఎక్స్‌గ్రేషియా వద్దు ఉద్యోగాలు కల్పించాలంటూ నిరసన**

**కారుణ్య నియామకం కింద ఉద్యోగావకాశాలు కల్పించాలని పీవోకు వినతి**




**ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఏటూర్‌నాగారం డివిజన్ జరిధిలోని జీసీసీ సొసైటీలనందు విధి నిర్వహణలో ఉంటూ మృతి చెందిన బాధిత కుటుంబాల వారి వారసులకు ఎక్స్‌గ్రేషియా కింద ఏటూర్‌నాగారం డివిజన్ పరిధిలో రూ. 9 లక్షలు మంజూరు కాగా ఇట్టి చెక్కులను సోమవారం ఐటీడీఏ నందు నిర్వహించిన గిరిజన దర్బార్‌లో జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి పీవో చేతుల మీదుగా బాధితుల వారసులకు ఇవ్వాలని కోరగా, బాధిత వారసులు ఎక్స్‌గ్రేషియా చెక్కులను తిరష్కరించారు. అనంతరం వారు కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటూ పీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీసీసీలో విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబ సభ్యులైన మాలోత్ వేణు, కొండయ్య, ప్రకాష్ చారి తదితరులు మాట్లాడుతూ మా తల్లిదండ్రులు జీసీసీలో ఉద్యోగాలు చేస్తూ మృతి చెందారని, మా ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కారుణ్య నియామకం కింద మాకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత తక్షణమే కారుణ్య నియామకాలు చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో చెప్పడం జరిగిందని దీని గురించి జీసీసీ డైరెక్టర్ అండ్ చైర్మన్ జీవో విడుదల చేస్తూ కారుణ్య నియామకాల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తామని గిరిజన సహకార సంస్థలో బోర్డు వారు రీ సొల్యూషన్ నెంబర్ 11/2017, 2018 వ సంవత్సరం, ఫిబ్రవరి 16న కారుణ్య నియామకాలకు అంగీకారం జరిగిందని ఏటూర్‌నాగారం , భద్రాచలం, ఉట్నూరు ఐటీడీఏల పరిధిలోని 110 మంది నుంచి దరఖాస్తులు, ధ్రువీకరణ పత్రాలను గిరిజన సహకార సంస్థ వారు తీసుకోవడం జరిగిందని, కానీ ఇప్పటి వరకు కారుణ్య నియామకాలు చేపట్టడం లేదన్నారు. 2023 జనవరి 13న ఆర్‌సీ నెం. 08/2023/ బి2 ద్వారా 64 మందికి ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు తెలియజేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. మేము నిరుపేద గిరిజన కుటుంబాలకు చెందిన వారమని, గత 20 సంవత్సరాలుగా ఉద్యోగావకాశాల కోసం ఎదురు చూస్తున్నామని, ఎప్పుడు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇచ్చి మా కుటుంబాలను రోడ్డుపాలు చేస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం కారుణ్య నియామకం కింద ఉద్యోగావకాశం కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వారు గిరిజన సహకార సంస్థ డివిజనల్ కార్యాలయం ముందు ఎక్స్‌గ్రేషియా వద్దు ఉద్యోగం కావాలంటూ ప్లేకార్డులు చేతబూని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కారుణ్య నియామక బాధితులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటమేలక్ష్యంగా పనిచేయాలి




**ఏటూరునాగారం ప్రభాతవార్త:** ఏటూరునాగారం మండలం కేంద్రంలో మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపరం నరేష్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.. భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమీషా జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడి లక్ష్యంగా ఆరనేషన్ పని చేస్తుండగా తెలంగాణలో మనమ ఒదరం కష్టపడాలి అని రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశాల మేరకు శక్తి కేంద్ర కార్నర్ మీటి ంగులు విజయవంతం చేయాలని, అలాగే కేంద్ర పథకాలు గ్రామ గ్రామాన ప్రజలకు చేరే విధంగా బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పని చేయాలని మన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రతి పౌరుడు గర్వ పడేలాగా చేస్తున్నారు. అలాగే మన మందరం కూడా బిజెపి ప్రభుత్వం రావడమే లక్ష్యంగా కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి, జిల్లా కార్యదర్శి గద్దల హరిబాబు, మండల కార్యదర్శి కర్నే సంపత్, మహిళా మోర్చి మండల అధ్యక్షురాలు పలక గంగ, యువ మోర్చా అధ్యక్షులు వినుకోళ్ల చక్రవర్తి, కిషన్ మోర్చా అధ్యక్షులు కందడి ఏలేందర్, శక్తి కేంద్రాలు ఇన్చార్జి వావిలాల జనార్ధన్, ఎలుకపెల్లి శ్రీను, బూత్ అధ్యక్షులు బత్తుల ఉమా, పేయల రాకేష్, గగ్గూరు యాదగిరి, చెన్న ప్రశాంత్, మాదరి రమేష్, గుడిశాల ప్రకాష్, మల్లికార్జున్ నరేందర్, సంధ్య, సంతోష్, బెల్లం నర్సయ్య, వాసంపెల్లి సారయ్య, లక్ష్మయ్య, రమేష్, వెంకన్న, బద్రి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో ప్రత్యేక ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ క్యాంప్

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:** మండలంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని ఆధార్‌ను ఆప్‌డేట్ చేసుకోవాలని జెడ్పిటీసీ గై రుద్రమదేవి అన్నారు. సోమవారం



రోజున నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన స్పెషల్ ఆధార్ క్యాంపులో జెడ్పీటీసీ గై రుద్రమదేవి ఆధార్‌ను అప్‌డేట్ ప్రత్యేక ఆధార్‌క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. మండల ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు, పౌర సేవలను పొందాలనుకునేవారు. ఆధార్ ఆప్‌డేట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆధార్ అప్‌డేట్‌కు సంబంధించిన సమాచారం, వివరాలు కోరకు టోల్‌ఫ్రీ నెంబలర్ 1947, వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని జెడ్పీటీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్, ఆధార్ సెంటర్ నిర్వహకుడు బద్రునాయక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మైనారిటీ సెల్ ఇంచార్జిగా కాజాపాషా

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:** ములుగు జిల్లా భారత రాష్ట్ర సమితి జిల్లా ఇంచార్జిగా ఏటూరునాగారం మండలానికి చెందిన ఖాజాపాషాను నియమిస్తున్నట్లు ములుగు జిల్లా నియోజకవర్గ ఇంచార్జి, ములుగ జడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ తెలిపారు. మలివిడత తెలంగాన ఉద్యమంలో ఉద్యమ సాధన కోసం పార్టీ పటిష్టతకు శక్తివంతన లేకుండా పాటుపడినందుకు తన సేవలను గుర్తించి ఆయనకు ఈ బాధ్యతను అప్పగించడం



జరిగిందని జడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ అన్నారు. మైనారిటీ విభాగం ప్రతిష్ఠతకు కృషి చేయాలని ఆయనకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి నిరుపేద కుటుంబానికి అందేలా చూడాలని సూచించారు.

# ములుగు వార్త

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన జడ్పీ చైర్మన్

**బిఆర్‌ఎస్ పార్టీకి మంచి స్పందన**

**సంక్షేమ ఫలాలు అందరికి అందాలి**

**ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్**



**ములుగు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** మల్లంపల్లి గ్రామంలో ఈజీఎస్ పథకం నుండి మంజూరైన రూ. 70 లక్షలతో సుమారు 14 సిసి రోడ్లు మంజూరు కాగా ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌లతో కలిసి సిసి రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని తెలిపారు. బంగారు తెలంగాణ ఏర్పాటులో భాగంగానే ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత ్వం ఉన్నట్లు ఆయన తెలిపారు. ములుగు జిల్లాకు 19 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బిఆర్‌ఎస్ పార్టీని బలోపేతం చేసే దిశలో సిఎం కేసిఆర్ ఉన్నారని, ఇందుకు ప్రతి ఒక్కరు తమ తోడా ్పటునందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చందా కుమారస్వామి, ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, వార్డు సభ్యులు చిట్టి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు ద్రోణాచారి నారోజు హరినాథ్, నత్తి మొగిలి, మాచర్ల రవి, రేణుకుంట్ల సురేష్, రాజయ్య పాల్గొన్నారు.

## పతి ఒక్కరు ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలి

**జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్**



**వెంకటాపూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** స్పెషల్ ఆధార్ క్యాంపులలో ఆధార్ ను అప్ డేట్ చేసుకోవాలని వెంకటాపూర్ జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్ అనా ్నరు. మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఆధార్ నిర్వాహకులు భూక్య భద్రునాయక్, ఆపరేటర్ అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఆధార్ క్యాంపుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, పౌర సేవలను పొందాలనుకునే వారు ఆధార్ అప్ డేట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. వివిధ ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలు, ధృవ పత్రాలు పొందెందుకు, స్థలాల రిజిస్ట్రేషన్, సిమ్ కార్డు తీసుకునేందుకు, రేషన్ కార్డు పొందడం వంటి పలు సేవలు సులభంగా పొందాలంటే ఈ ప్రక్రియను వేగంగా పూర్తిచేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఆధార్ అప్‌డేట్‌కు సంబంధించిన వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1947 కు ఫోన్‌లో సంప్రదించవచ్చునని జడ్పీటీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజీనీ కాంత్, సర్పంచ్ పాముకుంట్ల భద్రయ్య, గ్రామ పెద్దలు పటేటి రమణారెడ్డి,రాజయ్య పాల్గొన్నారు.

## జీసీసీ ఎక్స్ గ్రేషియా చెక్కును అందజేసిన పీవో



**ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:** గిరిజన సహకార సంస్థలో విధుల నిర్వహణలో మరణించిన వారి వారసులు ఈశ్వర్‌కు రూ. 75 వేల చెక్కును జీసీసీ డిఎం ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీడీఏలో సోమవారం జరిగిన గిరిజన దర్బార్‌లో పీవో అంకిత్ అందజేశారు.

# విద్యా సామర్థ్యాల పెంపుదలకు తొలిమెట్టు

**వేలేరు ప్రభాతవార్త ఫిబ్రవరి 06:** విద్యా సామర్థ్యాల పెంపుదలకు తొలిమెట్టు భోదనాభ్యాసన విజయానికి టిఎల్ఎం ఉపయోగం పడుతుందని హన్మకొండ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పీచర ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం ఎండి నవీన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ భోదనాభ్యాసానికి ప్రతి టీచర్ టిఎల్ఎం ఉపయోగించాలని బయట బడి పిల్లలు డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం ఎం.హున్యానాయక్, ఆర్పి.ఎన్ ప్రవీణ్ కుమార్, సుమన్ బాబు, నాగజ్యోతి, సిఆర్పి.వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

**కెజిబివి వేలేరును సంధర్శించిన ఎంఎంవో శ్రీనివాస్:**

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఎంఎవో శ్రీనివాస్ సంధర్శి ంచారు. అనంతరం ఎస్వో.స్రవంతి భోదన



భోదనేతర సిబ్బందితో విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. విధ్యభ్యాసన విద్యార్థులకు అవసరమయ్యే అన్ని విషయాలలో నిబందనల మేరకు నాణ్యత పాటించాలని పదవ తరగతి విద్యార్థులు 10జిపిఎ సాధించే విధంగా కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి మొగిలి చర్ల శ్రీనివాస్, పాఠశాల విద్యా ర్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకశాతం నగదు రహిత వైద్యం సహాయం అర్హనీయం

**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 06:** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు ఉపాధ్యా యులకు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఒకశాతం నగదు రహిత వైద్యం సహాయం, ప్రతి సంవత్సరం 700కోట్ల బడ్జెట్ ఈహెచ్ఎస్ కోసం విడుదల చేయడం అసెంబ్లీ సమావేశాల సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయడం అర్హనీయం అని టిఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రామ్‌కిషన్, జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్ అన్నారు, ఈ సంధర్బంగా వారు



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు బిఆర్ ఎస్‌తోనే సముచిత గౌరవం సంక్షమ పథకాలు సాధ్య పడుతాయని అసెంబ్లీ లో ప్రకటన చేసిన బడ్జెట్‌ను చూస్తే తెలుస్తుందని అన్నారు, అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి రీష్‌రావులకు వరంగల్ జిల్లా టిఎన్జీఈవోస్ నాయకులు, ఉద్యోగుల తరునున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న సాధ్యం కాని ఈహెచ్ఎస్ పథకాన్ని రాష్ట్ర టిఎన్జీఈవోస్ అధ్యక్షుడు మామిల్ల రాజేందర్, కార్యదర్శి రాయకంటి ప్రతాప్‌లు రాష్ట్ర ప్రభుత్వంను ఒప్పంచి మెప్పించి ప్రకటన చేసినందులకు వారికి వరంగల్ జిల్లా యూనియన్ తరువున కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వం పై కాంగ్రెస్ ధర్నా

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 06:** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై మండలంలోని ముల్కనూర్ గ్రామంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టం పల్లి ఐలయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు ముఖ్య అతిదిగా పాల్గొనా అనంతరం మాట్లాడుతూ ఎలికాం ఎల్ఐసి లాంటి ప్రభుత్వ సంస్థలు ప్రైవేటికరణ చేసి కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పే కుట్ర జరుగుతుందని అన్నారు. దేశంలోని కార్పోరేట్ బడా బాబులకు లక్షల కోట్లను మాఫీ చేసి సామాన్య ప్రజలనుండి ముక్కు పిండి మరీ వసూలు చేస్తుందని రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను కేంద్రంలో బిజెపిని రాజకీయ సమాధి పెడితేనే సామాన్య ప్రజలకు మనుగడ సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ మంగ రాంచంద్రం,



అదరి రవి, మాడుగుల గోపి, సమ్మయ్య, కొడకండ్ల సుధర్శన్ రెడ్డి, బొల్లం పల్లి ప్రకాష్, కాంగ్రెస్ యువ నాయకులు మాడుగుల చింటూ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో 79 వేల మందికి కంటి పరీక్షలు

**గూడూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండవ దశ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 79 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా ఉప వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అంబరీష తెలిపారు. మండలంలోని చంద్రుగూడెం, పొనుగోడు గ్రామాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి శిబిరాల నిర్వహణ తీరును పరిశీలించారు. కంటి పరీక్షలకై వస్తున్న వారి పేర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దూరపు, దగ్గరి చూపుల సామర్థ్యాలను గుర్తించేందుకు నిర్వహిస్తున్న డిస్టెన్స్ పరీక్షలు, మందుల పంపిణి, ఎఆర్ మిషన్ ఉపయోగిస్తున్న తీరును కూడా పరిశీలించి అక్కడ ఉన్న సిబ్బందికి ఆయా అంశాలపై ఉన్న అవగాహనను పరీక్షించారు. ఎఆర్ యంత్రం ముందు స్వయంగా ఎంపిడిఒ రోజారాణిని కూర్చోపెట్టి కంటిపరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. శిబిరంలో ఉన్న వైద్యులు, సిబ్బందికి ఈ సందర్బంగా కొన్ని సూచనలు చేసారు. కంటి పరీక్షలకు వచ్చిన వారిని అసంతృప్తికి గురి చేయకుండా తగిన విధంగా పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, మందులు అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 21 పిహెచ్‌సిల పరిధిలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమం సోమవారం నాటికి 13వ రోజుకు చేరుకుందని, వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన 38 శిబిరాల ద్వారా సోమవారం నాటికి 79346 మందికి కంటి పరీక్షలు



నిర్వహించి 13522 మ ందిరి రీడింగ్ గ్లాసులు అందజేయడం జరిగిందన్నారు. మరో 6103 మందికి కావలసిన కంటి అద్దాల కోసం రెఫర్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం వంద రోజుల పాటు నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని, జూన్ నెలాఖరు కల్లా ఈ శిబిరాల నిర్వహణ పూర్తవుతుందని తెలిపారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరాల సందర్శనలో డిప్యూటీ డిఎంహెచ్ఓ వెంట ఎంపిడిఓ రోజారాణి, వైద్యాధికారి యమున, హెచ్ఇఓ లోక్యానాయక్ ఉన్నారు.

# కంటి వెలుగు కేంద్రాల్లో వికలాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలి

**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 06:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాల్లో వికలాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని నవతెలంగాణ వికలాంగుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.అజీమ్ అన్నారు. సోమవారం నగరంలో రెండవ దశ నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాలలో వికలాంగులు పడుతున్న సమస్యలను పర్యవేక్షించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు సెంటర్లల్లో వికలాంగులకు కనీస సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సెంటర్లో వికలాంగులు పరీక్ష లకు వచ్చిన సమయంలో ప్రత్యేక వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని లేదా నగరంలో పర్మినెంట్ వికలాంగుల కోసం సెంటర్ ను ఉంచాలని స్థానిక ఎమ్మెల్యే నన్నపనేని నరేంద ర్‌కు వికలాంగుల తరుపున విజ్ఞప్తి చేశారు.

# కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేసిన కార్మిక నాయకులు



**మామునూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 06:** భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం(బిఎన్ఆర్‌కెఎస్) హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మూల వీరనర్సింహులు, రాష్ట్ర కార్యదర్శి హన్మకొండ జిల్లా ఇంచార్జి పంకెర్ల కుమార స్వామి ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా భాధ్యతలు చేపట్టిన హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను హన్మకొండ జిల్లా కార్మిక నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్మిక నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్ సెల్‌లో కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల సాక్షిగా భవన నిర్మాణ రంగాల కార్మికులకు లక్షా బైకులు ఇస్తామని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ప్రకటన చేశారని, కార్మికుల తరుపున రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవాలని కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. కార్మికులు ఎదురుకుంటున్న 2009 లేబర్ కార్డు రీన్యల్ సమస్య, లేబర్ బోర్డ్ చైర్మన్ నియమకం, సాధారణ మరణం, భీమా పెంపుదల, 55సంవత్సరాల వయసు వారికి పెన్షన్ పెంపుదల, కార్మికులు బతికినంత కాలం కార్డులు చెల్లుబాటు, పది లక్షల రుణ సౌకర్యం, అడ్డాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిఎండి.అజీముద్దీన్, హన్మకొండ డివిజన్ కన్వీనర్ గొల్లెన నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల బిజెపిలో మొదలైన లుకలుకలు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 06:** మండలంలోని వివిధ గ్రామాల్లో పని చేస్తున్న బిజెపి నాయకులకు కార్యకర్తలకు సోమవారం జరిగిన జెఎస్ఆర్



సమావేశానికి ఆహ్వానం రాలేదని మండల జిల్లా అధిష్టానం పై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తుంది. మండలంలోని భూతు స్థాయి కమిటీల ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా వృక్ష ప్రదాత జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని కొందరు సినియర్ కార్యకర్తలను పిలవక పోబడంపై అధిష్టానంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ట్లుగా మండల బిజెపి పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. ఈ సమావేశ ధామెర గ్రామంలో ఏర్పాటు చేయడంపైనే కొందరు నాయకులు అనుమా నాలు వ్యక్తం చేస్తున్నారని అసలే కొందరు సీనియర్ నాయకులు దూరంగా ఉన్న తరుణంలో అందరిని కలుపుకు పోయే తరుణంలో మండల నాయ కులు ఏక పక్ష నిర్ణయంతో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉండదంతో జిల్లా స్థాయి నాయకులు వారిని బుజ్జగించే పనిలో ఉన్నట్లు సమాచారం.

# రేవంత్ రెడ్డి ప్రారంభించిన పాదయాత్ర విజయవంతం కావాలి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 06:** తెలంగాణలో కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పాదయాత్ర విజయవంతం కావాలని మండలంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొర్రె మహేందర్ సోమవారం సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రాకతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పునర్ జీవం పోసుకుందని ప్రస్తుతం ఆయన చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా పూజలు నిర్వహించామని అన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో మండల నాయకులు గొర్రె కిరణ్ కుమార్, బొల్లె రంజిత్, తాళ్ల సరేష్, జన్ను ప్రశాంత్, మేకల రంజిత్, మంద రామకృష్ణ, గాజుల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అధికారులు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర కమిషనర్ ప్రావీణ్య, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో మొత్తం 59 ఫిర్యాదులు రాగా, విభాగాల వారిగా ఫిర్యాదులు అందుకున్న వివరాల ప్రకారం ఇంజనీరింగ్ విభాగం 7, టౌన్



ప్లానింగ్ విభాగం 38, పన్నుల విభాగం 6, ప్రజారోగ్య శానిటేషన్ విభాగం 3, నీటి సరఫరా విభాగం 5గా తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఎస్ఈలు కృష్ణ రావు ప్రవీణ్ చంద్ర సీఎం హెచ్ ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్ సీహెచ్ఓ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్, జోనా, శ్రీనివాసరెడ్డి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ వివిధ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ దవాఖానాలను నిర్మించడమే కేసీఆర్ ధ్యేయం



సంగెం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ దవాఖానాలను నిర్మించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయమేని సంగెం ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. సంగెం మండలంలోని తీగరాజుపల్లి, వెంకటాపురం, చింతల పల్లి, ఎల్గూర్ రంగంపేట, లోహిత, మొండ్రాయి గ్రామాల్లో 1కోటి 20లక్షల రూ. వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్న గ్రామీణ ఆరోగ్యకేంద్రాల్లోభాగంగా మొదటిగా తీగరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ కరజుగుత్త రమాగోపాల్ ఆధ్వర్యంలో రూ. 20లక్షల వ్యయంతో చేపడుతున్న ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణ కార్యక్రమ పనులను సోమవారం సంగెం మండల ఎంపీపీ కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తక్షణవైద్య సహాయం అందించాలనే నేపథ్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల్లో ప్రభుత్వ దవాఖానాలను ఏర్పాటు చేయడం గర్వణీయమని కేసీఆర్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం మహోన్నతమైనది ఆమె అభివర్ణించారు. ఈ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలు పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా ఎంతో ఉపకరిస్తాయని, తక్షణమే వైద్యసహాయం అందుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల రైతు సమితి అధ్యక్షులు కే. నరహరి, స్థానిక ఎంపీటీ రంగరాజు నర్సింహాస్వామి, ఏఈ రత్నాకర్, ఉపసర్పంచ్ సోలగుడి రఘు, సోమ్లాతండా గ్రామ సర్పంచ్ గుగులోతు మంగ్యానాయక్, పంచాయితీ కార్యదర్శి మమత, వార్డు మెంబర్లు రంగరాజు అశోక్, తౌట శ్రీదేవి, మైనాల స్వర్ణలత, రావుల సుగణ వెంకటేశ్వర్లు, గజ్జెల రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ బుర్ర సుమలత, నాయకులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, హింగె కిషన్ రావు సోలగుడి బాపురావుపటేల్, హింగే చిరంజీవి, సోలగుడి వెంకటేశ్వర్ పటేల్, వల్లం ధన్‌రాజ్, రంగరాజు క్రిష్ణ పటేల్, ఉప్పునూతుల భద్రాచారి, ఎండీ రహమతుల్లా, ఇటికాల రవీందర్, ఏఎన్ఎంలు,పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేం లేదు

**..సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 06:

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌తో సామాన్య ప్రజలకు ఒరిగిందేం లేదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన నిర్వహిస్తున్న యుగింపు శిక్షణ శిబిరాల్లో ఆయన మాట్లాడుతూ పేదల బాగుకోసమే కమ్యూనిస్టులు ఉన్నదని బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అధికార దాహంతోనే రాజ్యం ఏలుతున్నారని అన్నారు, ఈ ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి,రుణ మాఫీ లాంటి అంశాలకు స్థానం లేకుండా పోయిందని అన్నారు. కేంద్ర రాష్ట్రాల్లో పేద ప్రజలు, విద్యార్థులు కార్మికులు కర్షకులు ఎదురు కుంటున్న సమస్యలపై నిస్వక్షపాతంగా పోరాటం చేస్తుంది కమ్యూనిస్టు పార్టీయేనని అన్నారు. నిత్య అవసర వస్తువులు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడబట్టుకుని పెంచి దోచుకుంటున్నారని ప్రజలపై అధిక భారం వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, మండ సదా లక్ష్మి, సీనియర్



నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మర్రి శ్రీనివాస్, మంచాల రమాదేవి, రాసమల్ల దీనా, కె.వెంకట రమణ, నిమ్మల మనోహర్, కె.సదానందం, ఆరెపల్లి చంద్రమౌళి, ఎస్.రాజ మొగిలి, ఎస్ రాజ్ కుమార్, గడ్డం రాజన్న, శ్యాం, తిరుమల లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలాజీ పాఠశాలవార్షికోత్సవ వేడుకలు



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్‌లోని 26వ డివిజన్‌లోని వివేకానంద జూనియర్ కాలేజ్ మైదానంలో జరిగిన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వరంగల్ ఏసీపీ కలకోట గిరికుమార్, సంస్థ చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కల్చరల్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహించడం వల్ల వారికి ఎంతో ఉత్సాహం మానసిక ఉల్లాసం కలుగుతుందని సూచించారు. ఇందులో భాగంగా చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ఏసీపీ గిరికుమార్‌కు జ్ఞాపికను బహుకరించి శాలువాతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. అనంతరం స్కూల్ చిన్నారులు, విద్యార్థినీ విద్యార్థులు వాక్యతలుగా, వివిధ వేషాలతో నాటికలు, నృత్యాలతో ఆద్యాంతం ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సంస్థ సెక్రటరీ డాక్టర్ జి. రాజేశ్వర్‌రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ, జనరల్ సెక్రెటరీ జీపావనీ, హైస్కూల్ ప్రిన్సిపల్ ఎం.ప్రసాద్, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ శ్రీలత, డివిజన్ నాయకులు పరమేశ్వర్, రవితేజ, రాజశేఖర్, తల్లిదండ్రులు స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన తూర్పు ఎమ్మెల్యే

కాశిబుగ్గ, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త



ఇటీవల ఏను మాముల మార్కెట్ చైర్మన్‌గా మరోసారి బాధ్యతలు స్వీకరించిన నందరాపు ం గా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పూల మొక్కను అందించి శాలువాతో సత్కరించిన దిడ్డి భాగ్యలక్ష్మీ కుమారస్వామి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని రైతులకు వారి అనుగుణంగా మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ వారికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతకుల సునీల్ కుమార్, వ్యాపారవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కళాకారులకు నంది పురస్కారం

ఐనవోలు,ఫిబ్రవరి06,ప్రభాతవార్త



గర్మిళ్లపల్లి,కొండపర్తి గ్రామాలకి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారులు గబ్బెట కృష్ణ,అంకుస్ రాజులు రాష్ట్ర స్థాయి ఉత్తమ నంది అవార్డు పొందినట్లు వారు తెలిపారు.హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఉద్యమ,కవి.గాయకులు,డప్పు వాయిద్య,నృత్య కళాకారులకు ఆదివారం నంది అవార్డులు ప్రధానం చేశారు.స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య,ఏపూరి సోమన్న,దరువు అంజన్న చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం ఆనందదాయకమన్నారు.ఈ సందర్భంగా తమను నంది అవార్డు గ్రహీతలుగా గుర్తించిన ప్రజా కవి,గాయకులు ఐక్య వేదిక అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న,ప్రజా గాయకులు,ఐక్య వేదిక ఉపాధ్యక్షులు పాలాటి రాజు,ప్రజా గాయకులు,ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బిర్రు సురేందర్‌లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్

**..సిఎంకు ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కీర్తి వెంకటేశ్వర్లు**

వేలేరు ప్రభాతవార్త ఫిబ్రవరి 06:



అన్ని వర్గాల ప్రజల సంక్షమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిందని జిల్లా ఆత్మ చైర్మన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ కో ఆర్డినేటర్ కీర్తి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ సంర్భంగా సిఎంకు ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్‌తో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి రైతు సంక్షేమ ప్రభుత్వం అని తేలి పోయిందని వ్యవసాయ, తాగు నీటి, రైతు బంధు రైతు భీమా లాంటి పథకాలకు ప్రత్యేక స్థానం కల్పించారని తెలిపారు. అలాగే ఇల్లులేని పేద ప్రజలకు 3లక్షలు, విద్య వైద్యం ధళిత బంధు, ఐటి పారిశ్రామి, పల్లె పట్టణ ప్రగతి, ఆసరా, కెసిఆర్ కిట్, ఎస్సీ సబ్‌ప్లాన్, విద్యుత్ బిసి మైనారిటీ రంగాలకు అనుకూలంగా ఉందని అన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎంపిడివో

భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 06:



మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులకు ఎంపిడివో ఎల్.బాస్కర్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా డైనింగ్ హాల్, మరుగు దొడ్లు, కాంపౌండ్ వాల్ తరగతి గదులకు మరమ్మతులు లాంటి అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హేమలత మధుసూదన్, ఎంపిటిసి మండల సురేందర్, ఎంపివో నాగరాజు, పంచాయితి సెక్రెటరి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కలెక్టరేట్ ఎదుట నిరసన

*జనగామ, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సేవాలాల్ సేన నిరహారదీక్ష నిరసన సేవాల్ మహారాజ్ జయంతిని గుర్తించి సెలవుదినంగా ప్రకటించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందనిసేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్‌నాయక్ తెలిపారు. నిరసన కార్యక్రమాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రారంభించగా సేవాలాల్ సేన జిల్లా నాయకులు మాట్లాడుతూ సేవాల్ మహారాజ్ జయంతి సెలవుదినంగా ప్రకటించి ప్రతి జిల్లాకు జయంతి ఉత్సవాలకు ముందే పదిలక్షలు మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. రాజ్యాంగ బద్దపరమైన గిరిజన హక్కుల సాధనకై సమస్యల పరిష్కరించుకునేందుకు ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు నిర్మాణంకొరకు గిరిజన కుటుంబాలకు పదిలక్షలు వెంటనే మంజూరు చేయాలని, గిరిజన బంధు జీవోను జారీచేసి వెంటనే అమలుచేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన గిరిజన విశ్వవిదానయలయం మంజూరు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని నిరసన కార్యక్రమం ద్వారా తెలియచేశారు. కాగా, నిరసన కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు మద్దతు ఇచ్చిరని, విద్యార్థులు, మేధావులు పాల్గొని దీక్షా కార్యక్రమాన్ని ప్రారంభించగా, అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి మద్దతుతెలిపి దీక్షను విరమింప చేశారన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ ఏవోకు అందచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు భూక్యరాజునాయక్, బానోత్ మహేందర్, జిల్లా ప్రనధాన కార్యదర్శి కొర్ర రంగ్యానాయక్, జిల్లా కార్యదర్శి బానోతు సృజన్‌నాయక్, ముడావత్ రాజునాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఏపీఆర్‌పీఏ అధ్యక్షునిగా ఎండి.దస్తగిరి నియామకం

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :*



తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసి యేషన్ స్టేషన్‌ఘన్‌పూర్ యూనిట్ ఎన్నికలు జనగామ జిల్లా అధ్యక్షులు ఎన్నికల అధి కారి వై.రామస్వామి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అధ్యక్షులుగా ఎండి.దస్తగిరి, గౌరవ అధ్యక్షులుగా వి.గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.భిక్షపతి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దస్తగిరి మాట్లాడుతూ తమకు హెల్త్‌కార్డ్స్ పూర్తిస్థాయిలో అమలుపర్చాలని, చికిత్సకు అయ్యే ఖర్చును మొత్తం ప్రభుత్వమే భరించాలని డిమాండ్‌చేశారు. పెన్షనర్లకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని, ప్రతినెలా మొదటి తేదీన పెన్షన్లు బ్యాంక్ అకౌంట్‌లో జమచేయాలని పేర్కొన్నారు. బకాయి ఉన్న మూడు డీఏలను వెంటనే ప్రకటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. 2023కొత్తపీఆర్‌సీ కమిటీని వెంటనే నియమించాలని డిమాండ్‌చేశారు. పెన్షన్ కమ్యునికేషన్‌ను 12సంవత్సరాలకే రిస్టోర్ చేయాలని, సీనియర్ సిటిజనులకు ఆర్‌టీసీ, రైల్వే టికెట్లలో 50శాతం రాయితీ కల్పించాలని డిమాండ్‌చేశారు.

# అభివృద్ధి, సంక్షేమాలకు పట్టం

**- సబ్బండ వర్గాలకు సమన్యాయం**
**- సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా మంత్రి హరీష్‌రావు బడ్జెట్**
**- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా మంత్రి హరీష్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలందరి ఆశలు, ఆకాంక్షలకు అద్దంపట్టేలా, అభివృద్ధి, సంక్షేమాలకు పట్టంకడుతూ సబ్బండ వర్గాలకు సమన్యాయం చేసేలా సమగ్రంగా ఉందని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సమతూకంగా రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నిధుల కేటాయింపు జరిగిందన్నారు. పల్లె, పట్టణ ప్రగతికి భారీగా నిధులు కేటాయించడమే గాక నేరుగా మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలకు వేస్తామని చెప్పడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. 80వేల పోస్టుల భర్తీ చాలా తొందరగా జరుగుతుండగా 95శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇస్తూ నూతన ఉద్యోగాల కల్పన కోసం అదనంగా వేయికోట్లు రెడీగా ఉంచడం, కాంట్రాక్టు ఉద్యోగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త చెప్పారన్నారు. రైతుబంధు, దళితబంధు, రైతుబీమాతోపాటుగా రైతుల రుణమాఫీకోసం రూ.90వేలు వరకు పూరనతయ్యేలాగా బడ్జెట్ కేటాయింపులు జరపడం, హౌసింగ్ శాఖను ఆర్ అండ్ బి శాఖలో విలీనం చేయడమే కాగా, కొత్త ఇండ్ల పథకానికి 12వేల కోట్లు కేటాయించడం వంటి అనేక అంశాలు ఈ బడ్జెట్‌కు హైలెట్‌గా నిలుస్తాయని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆచరిస్తోంది దేశం అనుసరిస్తోందని అనడానికి నిదర్శనమే ఈ బడ్జెట్ అన్నారు. అందుకు తగ్గట్లుగానే జీడీపీ, జీఎస్‌డీపీ కూడా దేశం కంటే మన రాష్ట్రందే ఎక్కువగా ఉండటం మనమంతా గర్వించదగిన విషయం అన్నారు. సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీష్‌రావుకు ఈసందర్భంగా పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేశారు.



# పాదయాత్రను జయప్రదం చేయాలి

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర**

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :*

ఏఐసీసీ పిలుపుమేరకు రాహుల్‌గాంధీ ప్రారంభించిన హాత్ సే హాత్ జోడోయాత్రను స్ఫూర్తిగా తీసుకుని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌ఫూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా సోమవారం డివిజన్‌కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందిర మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ పాలనతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే బడుగు బలహీనవర్గాల వారికి ఇందిరమ్మ ఇల్లు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన జరిగిందన్నారు. ఎల్ఐసీని ప్రైవేటు పరం చేసి అందులో చేరిన సభ్యుల నోట్లో మట్టికొట్టడానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ప్రజలు విసిగివేసారి పోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అందరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. అందుకే రేవంత్‌రెడ్డి మేడారంలోని సమ్మక్క సారలమ్మ తల్లులకు ప్రత్యేకపూజలు చేసి ములుగునుంచి పాదయాత్ర ప్రారంభించారన్నారు. అనంతరం పాదయాత్రకు బయలుదేరిన వాహనాలను పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా పాదయాత్రలో పాల్గొన్న ఇందిర రాష్ట్ర ఏఐసీసీ ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రేను రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిని కలిసి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ సమస్యలపై అరగంట పాటు చర్చించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మహిళ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, మండల ఉపాధ్యక్షులు కోరుకొప్పుల మహేందర్, ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, మండల నాయకులు మార్క శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, మండల అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్ పాల్గొన్నారు.



# లీగల్ ఎడ్ డిపెన్స్ కౌన్సిల్ సిస్టమ్‌ను ఉపయోగించుకోవాలి

*జనగామ టౌన్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :*

న్యాయస్థానంలో న్యాయవాదులను పెట్టుకోలేని స్థోమత లేనివారికి "లీగల్ ఎడ్ డిపెన్స్ కౌన్సిల్ సిస్టమ్" పూర్తిస్థాయిలో అండగా తోడుగా ఉపయోగపడుతుందని జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కె.శైలజ అన్నారు. సోమవారం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయన్, ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ జస్టిస్ పి.నవీన్‌రావు వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం కొత్తగా ఏర్పడిన 23జిల్లాల్లో 16జిల్లాల్లో "లీగల్ ఎడ్ డిపెన్స్ కౌన్సిల్ సిస్టమ్"ను వర్చువల్‌గా ప్రారంభించబడింది. ఇందులో భాగంగానే జనగామ జిల్లాలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కె.శైలజ "లీగల్ ఎడ్ డిపెన్స్ కౌన్సిల్ సిస్టమ్" పాత డీఆర్‌డీఏ భవనంలో ప్రారంభించారు. ఈసందర్భంగా న్యాయవాదులకు, ఎన్‌జీవోస్‌కు పోలీసులకు, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారికి "లీగల్ ఎడ్ డిపెన్స్ కౌన్సిల్ సిస్టమ్" గురించి వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయస్థానంలో న్యాయవాదులను పెట్టుకోలేని స్థోమత లేనివారికి "లీగల్ ఎడ్ డిపెన్స్ కౌన్సిల్ సిస్టమ్" పూర్తిస్థాయిలో అండగా తోడుగా ఉపయోగపడుతుందని తెలియచేశారు. ఈసంస్థను ఒక్కరూపాయి ఖర్చులేకుండా ఉపయోగించుకోవాలని తెలిపారు. న్యాయవాదులందరు కూడా తమతమ కేసుల్లో సమయం కేటాయించలేక పోతున్నారని, కావున రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎడ్ డిపెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్, సహాయ లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ ఇట్టబోయిన జ్యోస్న, రాగళ్ల శ్రీహరిలను నియమించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ జనగామ సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి పి.ఆంజనేయులు మాట్లాడుతూ ఈ లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్‌ను అందరు ఉపయోగించుకోవాలని తెలియచేశారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, జనగామ బార్ అధ్యక్షులు ఎన్.రాంమోహన్‌రెడ్డి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జనగాం పృథ్వీరాజ్ డీటీ, అదనపు జూనియర్ సివిల్‌జడ్జి సిహెచ్.నర్మద, రెండవ తరగతి జడ్జి శ్రీ వెంకట్‌రాంరెడ్డి, న్యాయవాదులు, పోలీసులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.శైలజ జిల్లా న్యాయస్థానంలో ఏర్పాటు చేయబడిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కంటివెలుగు కార్యక్రమాన్ని న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు, చుట్టుపక్కన ఉన్న ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా ఈనెల 11న జరిగే లోక్ అదాలత్‌లో జనగామ ప్రజలు పాల్గొని తమతమ కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు.



# కాటారం వార్త

## వరిలో కాండం కుళ్లుకు నివారణ చర్యలు చేపట్టుకోవాలి

**-మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ**

*కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*



వరి పంటలో కాండం కుళ్లు/దుంప కుళ్లు రోగం, కాండం తొలుచు పురుగు/మొవ్వ పురుగు/ మొగి పురుగు నివారణకు చర్యలు చేపట్టాలని కాటారం మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ తెలిపారు. ప్రస్తుతం మండలంలో వరి పంట వేస్తున్న దశ నుండి పిలుకలు వేయడంలో ఉన్నట్లు తెలిపారు. కాండం కుళ్లు/దుంప కుళ్లు లక్షనాలు కనిపించినట్లయితే వరి కాండం మొదులు భాగంలో నీటిమట్టం దగ్గరలో కాండంపైన ముదురు గోధుమ/నలుపు రంగులో మచ్చలు ఏర్పడుతాయని తెలిపారు. మచ్చలు ఏర్పడి క్రమేణ పెరుగుతూ ముదురు ఆకులు పసుపు రంగులో ఎండిపోవడం గమనిస్తామని తెలిపారు. కాండంను చీల్చి గమనిస్తే కాండంలో నలుపు/గోధుమ రంగు మచ్చలు వేర్లు కూడా నలుపు రంగు మారుతాయన్నారు. దీని నివారణకు పొలంలో మురుగు నీటిని తొలగించాలని తర్వాత ఒక లీటరు నీటికి 1గ్రామ్ కార్బండిజమ్ లేక 2మి.లీ హెక్సాకోనజోల్ లేక 1మి.లి ప్రొఫకోనజల్ లేక 2మి.లీ టెబ్యుకోనజల్‌ను కలుపుకొని పిచికారి చేయాలని కోరారు. కాండం తొలుచు పురుగు ఒక లార్వా/పురుగు ఆశించడం వలన పిలుకలు వేయు దశలో ఉన్నటువంటి వరి పంటలోని మొవ్వులు/మొగి వదలి క్రమేపి ఎండురంగులోకి మారుతుందన్నారు. దీని వలన నష్టం ముదురు ఆలకుపైన కాకుండా మొవ్వ/మొగి ఎండిపోవడం జరుగుతుందన్నారు. కావున వీటి నివారణకు ఎకరాకు ఫిప్రోనిలన 0.6జి-4కేజీలు లేక కార్టప్ హైడ్రోక్లోరైడన 50%ఎస్‌పి-400ఎంఎల్ లేక ల్యాండ సైలేట్రిన్ 2.5ఈసి-240ఎంఎల్ లేక క్లోరమిల్‌ప్రోల్ 18.5%యస్‌సి-60ఎంఎల్ వాటిలో ఒక దానిని వాడాలని వ్యవసాయాధికారి రామకృష్ణ రైతులకు సూచించారు.

## నష్టపరిహారం ఇప్పించాలని కలెక్టర్‌కు వినతి

*కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*



చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా కోల్పోయిన భూములకు నష్టపరిహారం ఇప్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు సోమవారం కాంగ్రెస్ నాయకులు చీమల రాజు, మాచర్ల రాజేందర్ వినతి పత్రాన్ని అందజేశారు. 2009లో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కొరకు భూసేకరణ చేసి పనులు ప్రారంభించారని తెలిపారు. 2013లో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కొరకు పంపు హౌజ్, కొత్త రిజర్వాయర్ నిర్మాణం కొరకై 385ఎకరాల భూమిని సర్వే చేసి రైతుల వద్ద నుండి ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. కాగా అందులో నుండి సుమారు 70ఎకరాల భూమికి ఇంకా నష్ట పరిహారం రాక అనేక ఇబ్బందుల పడుతున్నట్లు వినతి ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఇట్టి భూములలో మట్టి తీయడం మూలంగా గత 10సంవత్సరాల నుండి పంట సాగు చేసుకోలేక ఇటు పరిహారం పొందలేక బ్రతుకు భారంతో అప్పుల బాధలతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఉన్నాయని వినతి పత్రం ద్వారా వారు ఆవేదన వెలిబుచ్చినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పల్నాటి బలరామ్, చింత రాంచందర్, బాపు, రజిత, అక్కపాక రాజశేఖర్, మధునమ్మ, పున్నం వెంకటస్వామి, కడారి రాజమ్మ, డొంగిరి మల్లయ్య, రాజయ్య, శేఖర్, జాడీ దుర్గయ్య తదితరులు ఉన్నట్లు తెలిపారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి

**-ప్రాజెక్టు వల్ల నష్టపోయినా రైతులను ఆదుకోవాలి**

**-బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

*మహదేవపూర్(కాటారం), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*



ప్రజా చైతన్య యాత్ర రెండవ రోజులో భాగంగా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, కన్నెపల్లి, బీరసాగర్ గ్రామాలలో సునీల్ రెడ్డి ఇంటింటా తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామాలలో జెండాలను ఆవిష్కరిస్తూ బైక్ ర్యాలీలు తీశారు. కన్నెపల్లి గ్రామంలో సుమారు 50మంది యువకులు సునీల్ రెడ్డి సమక్షంలో బిజేపిలో చేరారు. అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని కీలకమైన కన్నెపల్లి పంప్‌హౌజ్ నిర్మాణం కోసం కన్నెపల్లి గ్రామంలోని రైతులు తమ విలువైన భూములను ఇచ్చారన్నారు. ఎకరానికి రూ.5లోల నష్టపరిహారం చెల్లించి తమ భూములను లాక్కొని రైతులను ప్రభుత్వం విస్మరిస్తుందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కాటారం, మహదేవపూర్, మహముత్తారం, మల్హార్‌రావు మండలాల్లోని సుమారు 40వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం చేపట్టడం జరిగిందని, ఇప్పటి వరకు ఆప్రాజెక్టు నిర్మించకపోవడం శోచనీయమని అన్నారు. తక్షణమే త్వరితగతిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి ఈప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, యాత్ర ప్రముఖ్ వెన్నంపల్లి పాపయ్య, మంథని నియోజకవర్గ ప్రబరి కాటంగురి అనిల్ రెడ్డి, మండల అధ్యక్షుడు సిరిపురం శ్రీమన్నారాయణ, యాత్ర సహ ప్రముఖ్ దుర్గం తిరుపతి, మండల ఇంచార్జ్ ఉడముల విజయ రెడ్డి, మండలాల అధ్యక్షుడులు బొమ్మన భాస్కర్ రెడ్డి, మల్కా మోహన్ రావు, పిలుమరి సంపత్, పార్లమెంట్ ఐటిసెల్ కన్వీనరన భీమారపు సంపత్, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు బొల్లం కిషన్, సూరం మహేష్, మంథని రాజేందర్, గంట అంకయ్య, పూసాల రాజేంద్రప్రసాద్, మేడిపల్లి పూర్ణచందర్, బొంతల రవీందర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడీ ప్రభుత్వం ప్రయివేటీకరణకు కుట్ర పన్నుతుంది

**-ఎస్‌బిఐ ముందు**

**కాంగ్రెస్ శ్రేణుల నిరసన గళం**

*కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*



ఎస్‌బిఐ, ఎల్‌ఐసి సంస్థలని ప్రయివేటీకరణ చేయాలని మోడీ ప్రభుత్వం కుట్ర పనున్నతుందని కాంగ్రెస్ నాయకులు సోమవారం కాటారం ఎస్‌బిఐ బ్యాంకు ముందు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్యలు మాట్లాడారు. తన స్నేహితునికి సహయం చేయాలనే ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం ఉందన్నారు. అదాని గ్రూపులో ఎస్‌బిఐ, ఎల్‌ఐసి ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకులను బలవంతంగా పెట్టుబడులు పెట్టేలా చేసిందని ఆరోపించారు. దీని ఫలితంగా ఎల్‌ఐసి పెట్టుబడిదారులు 3360కోట్లు నష్టపోయారన్నారు. ఎస్‌బిఐ ఇతర బారతీయ బ్యాంకులు అదాని గ్రూపు సుమారు 80వేల కోట్లు బకాయి పడ్డాయని ఆరోపించారు. ఎస్‌బిఐ, ఎల్‌ఐసి సంస్థలను ప్రయివేటీకరణ చేయాలని మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసకుంటుందన్నారు. కావున ప్రభుత్వ రంగ సంస్తలను కాపాడుకోవడం కోసం స్థానిక ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా ప్రజల పోఆన నిరసన కార్యక్రమంను చేపట్టినట్లు తెలిపారు. ఈనిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాటారం, మహముత్తారం, మల్హార్‌రావు మండలాల అధ్యక్షులువేమునూరి ప్రభాకర్ రెడ్డి, పక్కల సడువలి, బడితెల రాజయ్య,ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, టిపిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, డిసిసి కార్యదర్శి భాస్కర్, వైస్ ఎంపిపి చీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ రఘురాం నాయక్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కర్క ఉమాశంకర్, మాజీ సర్పంచ్ బండారి శ్రీధర్, వార్డు సభ్యురాలు శిరీష, రేవెల్లి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*



సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించాలని రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్ పిలుపు మేరకు జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందర సోమవారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు సేవాలాల్ సేన జిల్లా మహిళా నాయకులు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ మాట్లాడుతూ..అలాగే రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు 10లక్షల చొప్పున జయంతి నిర్వాహణకు ముందే నిధులు మంజూరు చేయాలన్నారు. రాజ్యాంగ పరమైన గిరిజన హక్కుల సాధన మరియు సమస్యలు పరిష్కరించుకునేందుకు ఎస్‌టీ కమీషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కొరకు గిరిజన కుటుంబాలకు రూ.10లక్షలు వెంనటే మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గరిజన బంధు జిఓను జారీ చేసి వెంటనే అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన గిరిజన విశ్వ విద్యాలయం మంజూరు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. ఈనిరసన కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు కొర్ర రఘురాం నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ వాలు నాయక్, మహిళ అధ్యక్షురాలు ధరావత్ శారధ బాయి, వర్కింగ్ ప్రసిడెంట్ మధూకర్ నాయక్, జిల్లా విద్యార్థి సేన అధ్యక్షులు లావుడ్య శ్రీధర్ నాయక్, ఉపాధ్యక్షులు జురుపల హత్తిరాం నాయక్, మహిళా ఉపాధ్యక్షురాలు బోడ పద్మ బాయి, మహిళా ప్రధాన కార్యదర్శి కీర్తిబాయి, టౌన్ అధ్యక్షులు బోడ రాంసింగ్ నాయక్, లావుడ్య గోపాల్ నాయక్, భూక్య రాజు నాయక్, భూక్య ప్రకాష్ నాయక్, అజ్మీర రాజు నాయక్, శ్రీను నాయక్, ఇస్లావత్ శేఖర్ నాయక్, లాకవత్ తిరుపతి నాయక్, జర్పుల మిత్ర నాయక్, అజ్మీర నందు నాయక్ తదితరులుపాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు వినతి పత్రం

## జర్నలిస్టుల దీక్షలకు పలువురి మద్దతు

## 5వ రోజుకు చేరిన జర్నలిస్టుల దీక్షలు

భూపాలపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

మాకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు మాకే కావాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలు సోమవారం నాటికి రోజుకు చేరాయి. 5వ రోజు భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి తమకు కేటాయించిన ఇండ్ల ప్లాట్లను మాకే కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి నిరాహారదీక్ష శిబిరం వరకు జర్నలిస్టులు బైక్ ర్యాలీ నిర్వహించారు. 5వ రోజు చేపట్టిన నిరాహారదీక్ష శిబిరంకు తీన్మార్ మల్లన్న టీం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రవి పటేల్, నాయకులు పొనగంటి రాజు, ప్రణయ్, చంద్రన్న, కరుణాకర్, సతీష్, ప్రణయ్, శ్రీపతి, బిద్రి, జీవన్‌రాజ్, బీజేపీ జిల్లా కార్యదర్శి ఎరుకల గణపతి, బీజేవైఎం నాయకులు మునేందర్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చ విష్ణు, జిల్లా ఉపాధ్యక్షుడు పాలెపు రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి పోశాల రాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర కార్యదర్శి తడుక రాజ్‌నారాయణ, నాయకులు ఎర్రం సతీష్‌కుమార్, పృధ్వీరాజ్, శ్రీనివాస్, బంద మోహన్, రాంబాబు, వలిపాష, తిక్క ప్రవీణ్, రాజశేఖర్, రాజ్‌కుమార్, రాజు, బీసీ సంక్షేమ సంఘం, పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకులు



బీమనాదుని సత్యనారాయయణ మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. జర్నలిస్టుల సంఘం నాయకులు తడుక రాజ్‌నారాయణ జర్నలిస్టులు గత 5 రోజులుగా ఇండ్ల స్థలాల కోసం నిరాహారదీక్ష చేస్తున్న విషయంను యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ దృష్టికి పోగా సంఘీభావం ప్రకటించారు. జర్నలిస్టుల న్యాయసమ్మతమైన డిమాండ్లు నెరవేరే వరకు సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూపాలపల్లి మండల విలేకరులకు ఇండ్ల స్థలాలను కేటాయించగా స్వరాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వం అట్టి స్థలాలను లాక్కోవాలని చూడటం పట్ల తీవ్రంగా ఖండించారు. భూపాలపల్లి మండలంగా కొనసాగిన సమయంలో 2013లో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అప్పటి తహసీల్దార్ కేటాయించటం జరిగిందని వెల్లడించారు. భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి జర్నలిస్టుల స్థలాల కోసం అనుమతి ఇవ్వటం జరిగిందని అన్నారు. కాగా జిల్లా ఏర్పాటు అనంతరం కలెక్టర్ కార్యాలయం నిర్మాణం చేపట్టగా ఇతర నిర్మాణాల కోసం జర్నలిస్టుల పట్టాలను కలెక్టర్ రద్దు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న కలం కార్మికులకు సంబంధించిన పట్టాలను రద్దు చేయటం సరికాదని అన్నారు. నిబంధనల ప్రకారం జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వగా, కొంత మంది నిర్మాణాలు చేపట్టిన క్రమంలో తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులు, టీఆర్ఎస్ ప్రతినిధులు కుమ్మక్కు అయి ప్రయత్నాలు చేయటం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే నిరంతరం ప్రజల సమస్యల కోసం శ్రమిస్తున్న కలం కార్మికులకు ప్లాట్లు ఇవ్వటంతో పాటు ఇండ్లు నిర్మించుకోవటం కోసం నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్టాలను తిరిగి కొనసాగించాలని లేని పక్షంలో జర్నలిస్టులు చేపట్టే నిరసన ఆందోళన కార్యక్రమాలకు మద్దతుగా ఉంటామని వారు ప్రకటించారు. కలం వృత్తిని నమ్ముకొని బతుకుతున్న జర్నలిస్టులకు సంస్థలు ఎటువంటి వేతనాలు ఇవ్వనప్పటికి సమాజ సేవ కోసం పనిచేస్తున్న క్రమంలో ప్రభుత్వం నివేశన స్థలాలు ఇవ్వగా, జిల్లా కేంద్రం మూలంగా అట్టి స్థలాల రేట్లు పెరగటంతో కొంత మంది కన్నుపడి రద్దు చేయించటం కోసం ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆర్థికంగా వెనకబడిన జర్నలిస్టులకు ప్రభుత్వం తరపున చేయూత అందించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఇచ్చిన ప్లాట్లను వెనక్కుతీసుకోవాలని కలెక్టర్ నిర్ణయం తీసుకోవటం సరికాదని, అట్టి నిర్ణయంను పరిశీలన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.




## జ్ఞానేశ్వర్‌ను పరామర్శించిన ముదిరాజ్ నాయకులు

గణపురం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వరన ముదిరాజ్ తల్లి మరణించగా సోమవారం గణపురం మండల ముదిరాజ్ కులస్థులు, నాయకులు హైదరాబాద్‌లోని వారి నివాసంలో అతడిని కలిసి పరామర్శించి, తన తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినట్లు తెలిపారు. ఈపరామర్శలో జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజు, మత్స్య శాఖ అధ్యక్షులు నీరటి రాజు ముదిరాజ్, సతీష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజల పిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు

భూపాలపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త



సమస్యలను పరిష్కరించాలని వచ్చే బాధితుల పిర్యాదులపై అలసత్వం ఉండరాదని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ జే సురేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా దివస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 16 పిర్యాదులను స్వీకరించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## నేతకాని కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త



భూపాలపల్లి మండల నేతకాని సంఘం నూతన కమిటీ ఎన్నిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. మండల అధ్యక్షుడుగా దుర్గం సాగర్, మహిళా అధ్యక్షురాలుగా చల్లూరి శ్రీలత, యూత్ అధ్యక్షుడుగా చల్లూరి మహేష్, విద్యార్థి విభాగంకు దుర్గం అంజనేయులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, మహిళా అధ్యక్షురాలు దుర్గం రాధ, జిల్లా యూత్ అధ్యక్షుడు బౌతు రమేష్ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది.

## గొల్లబుద్దారం రైతు సంఘం కమిటీ ఎన్నిక

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

రైతు సంఘం భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం గ్రామ కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. అధ్యక్షులుగా వాంకుడోతు గోపి, ఉపాధ్యక్షులుగా దారావత్ సంతోష్, ప్రధాన కార్యదర్శిగా వాంకుడోతు లక్పతి, సభ్యులుగా పలువురు ఎన్నికయ్యారు.

## ఆర్ఎంపిలకు శిక్షణ తరగతులు నిర్వహించాలి

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి, పిఎంపిలకు ప్రభుత్వం ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగ కుమారస్వామి కోరారు. జయశంకర్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు గన్నారపు రమేష్ అధ్యక్షతన కోమురయ్య భవన్‌లో సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణలోని ఎంపి, ఎంఎల్ఎలకు శిక్షణ కోసం తరగతులు నిర్వహించాలని కోరుతూ వినతి పత్రాలను అందజేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ జగ్గారెడ్డి గ్రామీణ, పట్టణాల్లో వైద్య సేవలను అందిస్తున్న ఆర్ఎంపి, పిఎంపిలకు శిక్షణ ఇచ్చి వారి సేవలను వినియోగించుకోవాలని కోరటం జరిగిందని అన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోని పక్షంలో రానున్న ఎన్నికల్లో మనమంతా తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. గతంలో ఆర్ఎంపిలను గుర్తించిది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఏరుకొండ సాంబయ్య, మోహన్‌రెడ్డి, బాలరాజు, సుధాకర్, బీబీ చారి, భద్రయ్య, అశోక్‌కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

## ప్రజావాణీలో వచ్చిన సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 42 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను సైతం సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కళ్యాణలక్ష్మీ నిరుపేదలకు వరం

### -చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్

చిట్యాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



కళ్యాణలక్ష్మీ పథకం ఆడబిడ్డలు ఉన్న నిరుపేదలకు వరం లాంటిదని జడ్పీటీసీ గొర్రె సాగర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్యలు అన్నారు. మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన ముగ్గురు లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల మరణించిన గోరింకల సదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్‌ను పరామర్శించారు. వారివెంట సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ-రత్నాకర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సాద రాజు, ఎస్ఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బొమ్మ శంకర్, పర్లపెల్లి భద్రయ్య, ఒదేలు, ప్రవీణ్, శ్రీకాంత్, సుమలత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

చిట్యాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

మండలంలోని దూత్‌పల్లి గ్రామ మూలమలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన మహమ్మద్ రజాక్ తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు తెలిపారు. రజాక్ ద్విచక్ర వాహనంపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి దూత్‌పల్లి గ్రామ శివారు లోయలో పడి తీవ్రగా గాయపడినట్లు తెలిపారు. గమనించిన స్థానికులు 108వాహనంలో మండలకేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# అంతరాష్ట్ర దొంగలముఠా అరెస్ట్



*లింగాలఘణపురం, ప్రభాతవార్త :* అంతరాష్ట్ర దొంగలముఠా సభ్యుడు ఒకరిని అరెస్టుచేసినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ రఘుచందర్ తెలిపారు. లింగాలఘణపురం మండల పోలీస్‌స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ రఘుచందర్ మాట్లాడుతూ మండలంలోని నెల్లుట్ల పరిసరప్రాంతంలో గత సంవత్సరం జరిగిన దొంగతనం కేసులో ఏ5 నిందితుడు సోనూసింగ్ చౌహాన్ అలియాస్ సంగ్రహామ్ సింగ్‌ను అరెస్టుచేసి అతని నుంచి ఒక సెల్‌ఫోన్, 1.5తులాల బ్రాస్లెట్‌ను స్వాధీనం చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఆయన తెలిపారు. గత సంత్సరం సెప్టెంబరు 23న నెల్లుట్ల వడ్డెరకాలనీలో ఒక అడ్వకేట్ ఇంట్లో దొంగతనం జరిగిందని దానిమీద విచారణ చేసి అది అంతరాష్ట్ర దొంగల ముఠా పని అని నిర్ధారించుకుని రఘునాథపల్లి సీఐ సంతోష్ టీం అక్కడికి వెళ్లి ఏ1ని పరాన్‌ఖాను అనే నిందితుడిని అరెస్టుచేయడం జరిగిందని, అతని నుంచి ఆరుతులాల బంగారం రికవరీ చేశామన్నారు. యుపీ స్టేట్ బాగా ఈ డిస్ట్రిక్ట్‌లో ఉంటారని వీళ్ల మిగతా నేరస్తులు తప్పించుకుని ఉంటే తిరిగి సమాచారం మేరకు రఘునాథపల్లి సీఐ సంతోష్, లింగాలఘణపురం ఎస్ఐ ప్రవీణ్ వారి సిబ్బందితో అక్కడికి వెళ్లి విచారణ చేపట్టి సోనూసూద్ చౌవాన్ అలియాస్ సంగ్రామ్‌సింగ్ అనే ఏ5ముద్దాయిని అక్కడ అరెస్టుచేసి తీసుకుని వచ్చారన్నారు. ఇతను ఇంతకుముందు ఇక్కడ కాటన్‌మిల్లులో పనిచేస్తూ ఉండేవాడని, ఇతని వద్ద నేరంలో ఉపయోగించిన సెల్‌ఫోన్, బంగారపు బ్రాస్లెట్ రికవరీ చేయడం జరిగిందని, ఇతన్ని కోర్టులో హాజరు పర్చడం జరిగిందన్నారు. ఇంకా రిమాండ్ ముద్దాయిలు ఐదుగురు ఉన్నారని వారిని కూడా త్వరలోపట్టుకుని అరెస్టు చేస్తామని, వారినుంచి మిగతా సొత్తును కూడా రికవరీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనగామ రూరల్ సీఐ సంతోష్, లింగాలఘణపురం పోలీస్ భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిన కేంద్ర,ర్రాష ప్రభుత్వాలు



*రఘునాథపల్లి, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :* ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడో మర్చిపోయారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. ఏఐసీసీ ఆదేశాలతో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని అయ్యవారి గూడెం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు పారునంది వెంకటస్వామి అధ్యక్షతన హాత్‌సే హాత్ జోడోయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగపురం ఇందిర పాల్గొని కాంగ్రెస్‌పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజయ్యకు అయ్యవారిగూడెం గ్రామం నుంచి ఒక్కరు కూడా దళితబంధుకు అర్హత కలిగిన వారే లేరా అని ఆమె ప్రశ్నించారు. కేవలం వారి వద్ద పనిచేసే నాయకులకు రెండుమూడు లక్షలు లంచం ఇచ్చిన వారికి మాత్రమే దళితబంధు ఇస్తున్నారని ఆమె ఎమ్మెల్యే రాజయ్యపై పరోక్షంగా ఆరోపణలు గుప్పించారు. హాత్‌సే హాత్ జోడో యాత్ర స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో అరవైరోజులపాటు ప్రతీ ఇంటింటికి రాహల్ జోడోయాత్ర ముఖ్య ఉద్దేశాన్ని చేరవేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, ఎంపీపీ మేకల వరలక్ష్మీనరేందర్, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, మండలపార్టీ ఉపాధ్యక్షుడుగుగులోతు కొమురెల్లి, ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్, బోనాసి క్రాంతికుమార్, గొల్లూరి పృథ్వీ, సాంబరాజు, కిషన్, సాగర్, విక్రమ్, మధు, జానీ పాల్గొన్నారు.

# చిల్పూర్ గుట్ట సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం



*చిల్పూర్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :* శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం చిల్పూర్ గుట్ట సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం సందర్భంగా సోమవారం కొబ్బరికాయలు పూజాసామాగ్రి అమ్ముకునే హక్కు, గండదీపం వద్ద నూనె సేకరించుకునే హక్కును 1 ఏప్రిల్, 2023 నుంచి 31మార్చి,2024వరకు జనగామ వాస్తవ్యులు పాలకుర్తికి చెందిన పుట్ట అంజనేయులు రూ.7.98లక్షలకు హెచ్చుపాట పాడి కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అంగడి పశువిక్రయ రహదారి దుకాణ పన్నులు వసూలు చేసుకునే హక్కును సరియైన పాట రానందున గత సంవత్సరం కంటే తక్కువ వచ్చినందున పాట వాయిదా వేశారు. మొక్కుబడి వస్త్రాలు, కొబ్బరిముక్కలు, తలనీలాలు పోగు చేసుకునే హక్కును టెండర్‌షెడ్యూల్ తీసుకొనుటకు ఎవరు రానందున పాటలను వాయిదా వేసినట్లు దేవస్తానం ఈవో బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయశాఖ, టెండర్ల పరనయవేక్షణ అధికారి శేఖర్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, చిల్పూర్ ఎస్ఐ వినయ్, పోలీస్‌సిబ్బంది, స్థానిక సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, గ్రామస్తులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## హాత్‌సే హాత్ జోడోయాత్రకు తరలిన కాంగ్రెస్ నేతలు

*పాలకుర్తి, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :*

మేడారంనుంచి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సేహాత్ జోడోయాత్రకు సోమవారంకాంగ్రెస్‌పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. యాత్రకు తరలివెళ్లిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు గంగు కృష్ణమూర్తి, జలగంకుమార్, ఎండి.సలీం, జి.భాస్కర్, యాకసోమయ్య, మహ్మద్ సలీం, గణేష్, హరీష్, సురేష్, రమేష్, నాగయ్య, ఐలేష్, కూసభాస్కర్, గనగాని రాజేందర్ పాల్గొన్నారు.

## పోద్దాడు కల్లులో రోగ నిరోధక శక్తి ఉంది

*ఎల్కతుర్తి ప్రబాతవార్త ఫిభ్రవరి 06:*

మండలంలోనే కాకుండా వివిధ గ్రామాల్లో విరివిగా తాటి వణాలు పుష్కలంగా ఉన్నప్పటికి జనవరి నుండి మార్చి వరకు పోద్దాటి కల్లు పుష్కలంగా పారుతుందని ఈ ఒక్క సీజన్ గౌడన్నలకు ఆదాయాన్ని పెంచే కాలంగా చేబుతారు. పోద్దాటి కల్లు చిన్న పిల్లల నుండి పండు ముదుసలి వాల్ల వరకు రుచితో పాటుఆరోగ్యానికి పనిచేస్తుందని అనుభజ్ఞులు చెబుతున్నారు. కిడ్నీల్లో రాళ్లను కరిగించే గుణాలు ఉంటాయని లివర్ భాడీకి రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు ఉంటాయని విరివిగా ప్రచారం ఉంది. ఈ కల్లుతో జీర్ణ శక్తితో పాటు ఆకలిని పెంచే ఔషధ గుణాలు కలిగి ఉంటుందని ఆయుర్వేధ వైద్యలు శాస్త్రవేత్తలు అధ్యయనం చేసి శాస్త్రాల్లో పొందు పరిచారని పలువురు తెలుపుతున్నారు.

## టీఎస్ కాంగ్రెస్ ఇంచార్జ్‌కు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్సీ

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట ఇంచార్జ మానిక్ రావు టాక్రే సోమవారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మేడారం వనదేవతలను దర్శనం చేసుకున్న అనంతరం హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర ఆరంభం సందర్భంగా విచ్చేసిన ఆయనను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతోస్వాగతం పలికిన వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు నల్గొండ రమేష్, మడిపల్లి కృష్ణ గౌడ్, కూరతోట సదానందం, ఈవీ శ్రీనివాస్, నమ్మెళ్ళ శ్రీను, వినోద్, కుమార్, దాడి, శివ, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు డైరీని ఆవిష్కరిచిన రాజెందర్ రెడ్డి

*ఎల్కతుర్తి ప్రబాతవార్త ఫిభ్రవరి 06:*

మండలంలోని బాహుపేట పాఠశాల సముదాయ ఆవరణలో పిఆర్‌టియు డైరీని సోమవారం మండల ప్రదాన కార్యదర్శి పల్లె రాజెందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో పిఆర్‌టియు క్యాలండర్ ఉండాలని ఉధ్యోగులు హక్కులకోసం యూనియన్ బలోపేతం కోసం సమైక్య పోరాటాలు క్యాలండర్ లాంటి కార్యక్రమాలు అవసరం అన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :*

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఆయన మేడారంలోని సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించడానికి వెళ్లుతున్న క్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్ద కంటేస్టెడ్ ఎంపీ దొమ్మాటి సాంబయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా రెవంత్‌రెడ్డికి శాలువాకప్పి పూలబోకే అందచేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సమ్మయ్య, మాజీ మండల అధ్యక్షుడు కత్తుల కట్టయ్య, యూత్‌నాయకులు నాగబండి సంతోష్, నీల రాకేష్ పాల్గొన్నారు.

## రైతుల కష్టాలు తీర్చిన డీఈ హుస్సేన్

*జఫర్‌గడ్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త*



మండలంలోని సాగరం గ్రామంలో వ్యవసాయ సంబంధిత ఎస్ఎస్4 విద్యుత్ నియంత్రిక 100కెవిఎ సామర్థంగల ఓవర్‌లోడ్ కారణంగా రైతులకు ఇబ్బందులు కలగడంతో గమనించిన ఘన్‌పూర్ డివిజన్ విద్యుత్ అధికారి ఎం.హుస్సేన్ నాయక్ డీఈ చొరవతో అదనపు 63కేవీఎ సామర్థ్యం కలిగిన విద్యుత్ నియంత్రికను మంజూరు చేసి సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా డీఈ హుస్సేన్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తమతమ విద్యుత్ మోటార్ల వద్ద తప్పనిసరిగా కెపాసిటర్లు భిగించుకోవలని సూచించారు. రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించాలన్నారు. విద్యుత్ బకాయిలు లేకుండా వినియోగదారులు బిల్లులు చెల్లించి నష్టాలలో ఉన్న విద్యుత్‌శాఖను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ కె.విశ్వసాహితి, జెఎల్ఎం రంజిత్, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## క్రీడాకారునికి ఆర్థిక చేయూత

*రఘునాథపల్లి, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :*



బీహార్ రాష్ట్రంలోని పాట్నా నగరంలో ఈనెల 12నుంచి మూడురోజులపాటు జరుగు జూనియర్స్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఆర్థిక ఇబ్బందులతో ఉన్న క్రీడాకారునికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు, జనగామ మార్కెట్ మాజీ డైరెక్టర్ చెంచు రమేష్ ఆర్థికంగా చేయూతనందించారు. మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన యువ క్రీడాకారుడు కళ్లెం నవీన్ ప్రస్తుతం మోడల్‌స్కూల్ వెల్దిలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. నవీన్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళ్లే స్థోమత లేదనే విషయం తెలుసుకున్న వెల్ది గ్రామానికిచెందిన రమేష్ రూ.2వేలు అందచేశారు. ఈసందర్భంగా రమేష్‌కు క్రీడాకారుడు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పీఎంటీపటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

*బచ్చన్నపేట, ఫిబ్రవరి6 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల పీఆర్‌టీయుటీఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు బి.సంతోష్, ప్రిన్సిపాల్ కె.క్రిష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పీఎంటీపటీఎస్ 2023 సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు.

# తొర్రూరు వార్త

# రైతులకు ఉచిత లేగదూడెల పంపిణీ : మహేష్ ఆగర్వాల్

నెల్లికుదురు( పెద్దవంగర), ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

రసాయనాలతో కలుష్యం అవుతున్న ఆహార పంటలను కాపాడుకోవాలంటే, సహజసిద్ధమైన ఎరువులతో పంటలు పండించడం కోసం రైతులకు ప్రొత్సహించడమే లక్ష్యంగా పేదరైతులకు ఉచితంగా లేగదూడెలను పంపిణీ చేస్తున్నట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ అన్నారు. మండలంలోని మహేశ్వరీ గోశాల ఆధ్వర్యంలో మండలంలోని అవుతాపురం, మండల కేంద్ర పెద్ద వంగరలో మహేష్ ఆగర్వాల్ చేతుల మీదుగా రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా కోమ్రంభీం జిల్లా గోసంరక్ష సమితీ అధ్యక్షురాలతో కలిసి మాట్లాడుతూ......నేడు రైతులు పంటల్లో వాడే రసాయనాలతో భూసారం తీవ్రంగా దెబ్బతినడంతో రసాయనాలతో పండించిన పంటలను మనం తీసుకొవడం ద్వార అనేక రకాలైన వ్యాదులు రావడానికి కారణమౌతున్నాయన్నారు. దీనికితోడు రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి పెరిగి తీవ్ర ఆర్దిక సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నారన్నారు. అందుకే రైతులకు లేగదూడలను ప ంపిణీ చేయడంతో రైతులకు వాటినుండి వచ్చే మూత్రము, పేడ, గడ్డివంటి వాటితో సేంద్రీయ ఎరువు తయారై, ఈ ఎరువును వాడుకోవడం వలన రైతులకు రసాయన ఎరువుల వినియోగం తగ్గి, రైతులు ఆర్దికంగా బలపడాలన్నదే మా లక్ష్యం అన్నారు. రైతుల పశువులకు ప్రస్తుతం హంపి వైరస్ సోకుతున్నందున భూసార ఫెడరేషన్ నుండి ఉచితంగా హోమియోపతి



మందులను అందచేయడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో మందులను అందించే అంబులెన్సు 1962కు ఫోన్‌చేసి పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అవుతాపురం సర్పంచ్ సుధాకర్, గోశాల ప్రతినిధి కిరణ్, బాస్కర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కష్టసుఖాల్లో తోడునీడలా ఉంటుంది : జడ్పిటీసీ



నెల్లికుదురు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం వారివారి కష్టసుఖాల్లో తోడునీడలా ఉంటూ, కంటికి రెప్పలా కాపాడుకుంటుందని స్ధానిక జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పిడుగు నీలమ్మ, పిడుగు ఉపేందర్‌ల కుటుంబాలను స్ధానిక జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, స్ధానిక గ్రామనాయకులతో కలిసి పరామర్శించి, ఎల్లవేళల పార్టీ అండగా ఉంటుందని అయా కుటుంబాలకు భరోసా కల్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబాలకు రూ.10వేల ఆర్దిక సహాయాన్ని జడ్పిటీసి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, కోల బిక్షం, పెరుమాండ్ల శంకర్, పెరుమాండ్ల శ్రీధర్, తాళ్ళ ప్రభాకర్, పిట్టల యాకన్న, అమీర్‌పాష, ఎండి మోహిన్‌పాష, రుద్రారపు రవి, యాదవ సంఘం మండల అధ్యక్షులు బొల్లు లింగమూర్తి, యుజవన నాయకులు జెల్ల ఉపేందర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం



నర్సింహులపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

హామీల అమలులో కేసిఆర్ ప్రభుత్వం విఫలం చెందిందని బిజేపి జిల్లా అధికార ప్రతినిధి ఎల్ది మల్లయ్యగౌడ్ అన్నారు. సోమవారం మంవల కేంద్రంలో నిర్వహించిన బిజేపి మండల సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ....కేసిఆర్ ప్రభుత్వం గత ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారన్నారు. రాబోవు ఎన్నికల్లో రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై పోరాటం చేసెందుకు పార్టీ కార్యకర్తలు సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బలుగూరి వెంకట్‌రెడ్డి, కార్యదర్శి మైదం సురేష్, గండి రమేష్, ఆలకుంట్ల జంపయ్య, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిధులను పూర్తి స్ధాయిలో ఖర్చుచేయాలి

నర్సింహులపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



నిధుల కేటాయింపులో దళితులకు కాగితాల్లో అంకెలు పెరుగుతున్నాయని, పెరిగిన అంకెల్లో సగం కూడ ఖర్చు చేయడం లేదని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మండల యాకుబ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిధుల కేటాయింపు పట్ల హార్షం వ్యక్తం చేస్తూ, వాటిని పూర్తి స్ధాయిలో దళితుల కోసం ఖర్చు చేసెందుకుగాను నోడల్ అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు.

# అందరి చూపు...తిమ్మాపురం వైపు

గూడూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

పునరావాసం పేరుతో వందేళ్ల చరిత్ర ఉన్న గూడాన్ని తరలించే ప్రయత్నం చేస్తున్నారన్న వార్త అందరి ధృష్టిని ఆ గ్రామం వైపు మరల్చింది. దట్టమైన అటవీ ప్రాంతంలో ప్రకృతితో సహవాసం చేస్తూ వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్న గ్రామస్తులపై గ్రామ తరలింపు అనే మాట పిడుగులా పడింది. అధికారయంత్రాంగం ఇప్పటికే మూడు దఫాలుగా ఈ విశయంలో గ్రామస్తులతో మాట్లాడి వారిని తమ ప్రతిపాదనకు ఒప్పించే ప్రయతా ్ననికి శ్రీకారం చుట్టారు. ఈ వ్యవహారం ఇంతకాలంగా గ్రామస్తులు, అధికారుల మధ్యనే ఉండిపోగా దీనిపై మీడియా ధృష్టి సారించింది. ఈ క్రమంలో తన రపయత ్నంగా గత నెల 31న ప్రభాతవార్త ఆ గ్రామాన్ని సందర్శించిన క్రమంలో ఈనెల 1న 'ఆ ఊరు ఖాళీ చేయాలంట..!!' అన్న శీర్షికన 'వార్త' దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఆ రోజు నుండి జిల్లాలోని రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు, తుడుందెబ్బ, ఆదివాసి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఒక్క సారిగా ఈ అటవీ గ్రామం వైపు అడుగులు వేయడం ప్రారంభించారు. గ్రామాన్ని తరలించేందుకు అధికార యంత్రాంగం చేస్తున్న ప్రయత ్నంపై తమ నిరసనగళం వినిపించడంతో పాటు ఈ ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురం గ్రామంలో చోటు చేసుకున్న పరిస్థితి. వేలాది హెక్టార్లుగా విస్తరించి ఉన్న అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణకు అడ్డంకిగా ఈ ఆదివాసం గ్రామం ఉందన్న నెపంతో దీనిని అక్కడి నుండి వేరే ప్రాంతానికి తరలించాలన్న



ఆలోచనకు గత సంవత్సరమే బీజం పడింది. అప్పటి నుండి మండలస్థాయి నుండి జిల్లా స్థాయి అధికార యంత్రాంగం ఈ గ్రామంపై ప్రత్యేక ధృష్టి పెట్టి ఆదివాసీ కుటుంబాలను మరో ప్రాంతానికి తరలించేందుకు ఉద్యుక్తులయ్యారు. పునరావాసానికి అవసరమైన ప్రాంతాలను కూడా నిర్ణయించి తమకు నచ్చిన చోటును ఎంపిక చేసుకోవాలన్న అవకాశాన్ని తిమ్మాపురం గ్రామస్తులకే వదిలేసారు. అయితే మొదటి నుండి దీనిని వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు తాము ఇక ్కడి నుండి ఎక్కడికి వెళ్లేది లేదంటూ తెగేసి చెపుతుండడంతో వారిని నయాన, భయాన ఒప్పించే ప్రక్రియల వైపు కూడా అధికార యంత్రాంగం ధృష్టి సారించింది. ప్రధానంగా అటవీశాఖ అధికారులు తమ నిర్ణయాన్ని బలంగా అమలు చేయాలన్న ప్రయత్నంలో ఆ గ్రామానికి ఉన్న త్రిఫేస్ విద్యుత్ సరఫరా సౌకర్యాన్ని కూడా ఇటీవల నిలిపి వేయించారు. పత్రికలు, మీడియా ద్వారా గ్రామ పరిస్థితి గురించి తెలుసుకున్న తుడుందెబ్బ నాయకులు, కాంగ్రెస్, న్యూడెమొక్రసీ పార్టీల నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, న్యాయవాదులు కూడా వరసపెట్టి గ్రామాన్ని సందర్శిస్తూ గ్రామస్తులకు ధైర్యం చెపుతున్నారు. అండగా ఉంటామని అభయమిస్తున్నారు. దీంతో తొలుత ఆందోళనకు గురైన గ్రామ ఆదివాసీ కుటుంబాల వారు క్రమంగా ఊరట చెందుతున్నారు.



త్రిఫేస్ విద్యుత్ సరఫరా పునరుద్దరణకు ఒకే...

దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని అక్కడి నుండి ఖాళీ చేయించే ప్రక్రియలో భాగంగా పదిహేను రోజుల క్రితం ఆ గ్రామానికి ఉన్న త్రిఫేస్ విద్యుత్ సరఫరా సౌకర్యాన్ని తొలిగించారు. అటవీశాఖ ఉన్నతాధికారులు విద్యుత్ అధికారులపై తెచ్చిన ఒత్తిడి నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తున్నది. త్రిఫేస్ విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల గ్రామస్తులు సాగు చేసుకుంటున్న పంట పొలాలకు సాగు నీరు పెట్టుకునే పరిస్థితి లేకపోవడంతో వారు ఇబ్బందులకు గురయ్యారు. ఈ వ్యవహారంపై పలువురు నిరసన గళం వినిపించడమే కాకుండా గ్రామస్తులు కూడా సోమవారం ఏటూరునాగారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ పరిణామాల క్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు దొరవారితిమ్మాపురం గ్రామానికి త్రిఫేస్ విద్యుత్ సరఫరా ప్రక్రియను పునరుద్దరించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. వాస్తవానికి సోమవారం రోజే ఈ చర్యలు చేపట్టాల్సి ఉండగా శాఖా పరమైన పనుల ఒత్తిడి మేరకు అది జరగలేదని, మంగళవారం ఉదయం విద్యుత్ సరఫరాను పునరుద్దరిస్తామని గూడూరు విద్యుత్ ఎడిఇ కవిత, ఎఇ ప్రణీత్‌కుమార్‌లు తెలిపారు. మొత్తానికి ఈ వార్త తిమ్మాపురం గ్రామస్తులకు శుభవార్త కానుంది.

## ఉద్యమకారునికి నాగుర్ల పరామర్శ

నడికూడ, ప్రభాతవార్త:

ఉద్యమకారుడు, నడికూడ బీఆర్ఎస్ గ్రామ కమిటి అద్యక్షుడు నారగాని శ్రీనివాస్ అనారోగ్యంతో హన్మకొండలోని ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. వీరిని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హస్పిటల్‌లో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్‌లను అడిగి తెలుసుకున్నారు. బ్రేయిన్‌లో బ్లడ్ క్లాట్ అయిందని ప్రస్తుతం అతని ఆరోగ్యం పరిస్థితి బాగానే ఉందని శ్రీనివాస్‌కు అతని కుటుంబ సభ్యులకు దర్యాన్ని నింపి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఉద్యమకారులకు ఎలాంటి అపద వచ్చినా ఆదుకుంటానని నాగుర్ల అన్నారు. పరామర్శించిన వారిలో ఆయన వెంట నడికూడ గ్రామ రైతు కోఆర్డినేటర్ నారగాని అయిలయ్య, నాగుర్ల యువసేనా నాయకులు లోకటి నగేష్, రైతు నాయకుడు వాంకె రాజు ఉన్నారు.

## పురుగులమందు తాగి ఆత్మహత్య

కేసముద్రం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఇనుగుర్తి మండల కేంద్రంలో గుండ్రపల్లి సదానందం (47) అనే వ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంతకాలంగా ఆర్థిక పరమైన ఇబ్బందులతో భాధపడుతున్న సదానందం సోమవారం ఉదయం ఇంట్లో పురుగులమందు సేవించగా వెంటనే అతడిని వైద్య చికిత్సకై మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## యాచకురాలి కోసం.. కన్నీరు పెట్టిన బొద్దుగొండ

- ఘనంగా అంత్యక్రియలు
- సర్పంచ్ ఆధ్వర్యంలో వీడ్కోలు







గూడూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

గ్రామంలో ఆమెకు ఎవరితో పేగు బంధం లేదు...అలా అని బంధుత్వం అంతకన్నా లేదు...యాచకురాలిగా ఆమెది ఆ గ్రామంతో ముప్పయ్యేళ్ల అనుబంధం మాత్రమే...అయినా చివరి మజిలీలో ఆమెకోసం ఆ ఊరు కన్నీరు పెట్టింది. ఎవరు లేకున్నా తామున్నామంటూ గ్రామస్తులంతా ముందుకొచ్చి ఆమె అంత్య క్రియలు ఘనంగా జరిపారు. మేళతాళాల మధ్య అంతిమ యాత్ర చేపట్టి సాగనంపారు. కన్నీటి వీడ్కోలు మధ్య దహన సంస్కారాలు నిర్వహించారు. ఎవరులేని అనాధగా ముప్పయే ళ్ల పాటు ఆ గ్రామ బస్ షెల్టరే నివాసగృహంగా జీవనం గడిపిన ఆ వృద్ధురాలు ఈనెల 5న రాత్రి బొద్దుగొండ హైవే పై ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో తీవ్రంగా కలత చెందిన గ్రామస్తులు ఆమె మృతదేహాన్ని ఫ్రీజర్‌లో భద్రపరచి అదే బస్‌షెల్టర్‌లో చివరి చూపు కొరకు ఉంచారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సోమవారం అంతిమ సంస్కారం నిర్వహించారు. ప్రతి ఒక్కరి హృదయాన్ని కదలించే విధంగా ఉన్న ఈ మానవత్వపు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బొద్దుగొండ గ్రామంలో గుంజ (శివరాత్రి) వీరమ్మ (65) అనే అనాధ మహిళ గత కొన్ని సంవత్స రాలుగా యాచకురాలిగా జీవనం కొనసాగిస్తున్నది. ఆమెది సమీపగ్రామమైన మల్లన్నగూడెంగా చెపుతుండగా నా అన్నవారు ఎవరు లేకపోవడంతో అనాధగా మిగిలిపోయింది. గ్రామ బస్‌షెల్టర్‌నే తన ఇల్లుగా మార్చుకొని ఉంటున్న వీరమ్మ కొద్ది రోజులకే ఊరందరికీ కావలసిన మనిషిగా మారిపో యింది. ఏ ఇంటి తలుపు తట్టినా ఆమె ఆకలి తీర్చే అవసరాలు వెళ్ల దీసే వారే తప్ప ఆమెను చీదరిం చుకున్నవారు లేరంటే అతిశయోక్తి కాదు. ఎనిమిదేళ్ల క్రితం హసన్‌పర్తిలోని ఓ అనాధ శరణాలయానికి తరలించినా మళ్లీ పది రోజులకే బొద్దుగొండ గ్రామానికి తిరిగొచ్చిన వీరమ్మ తన తుది శ్వాస వరకు ఈ ఊరిలోనే ఉంటానంటు ఉండిపోయింది. ఇలా గ్రామస్తుల సహకారంతో ఏలోటు లేకుండా రోజులు గుడుపుతున్న వీరమ్మను రోడ్డు ప్రమాదం రూపం లో మృత్యువు కబళించింది. ఆమె మరణంతో గ్రామంలో ఒక్కసారిగా విశాదం అలుముకుంది. గ్రామంలో ఎకు ౖవగా ఆమె అవసరాలను పట్టించుకొని సాయం చేసే వాడిలో ప్రథముడిగా ఉన్న సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో గ్రామస్తు లు ఆమె అంత్యక్రియలు ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించారు. ఫ్రీజర్‌లో భద్రపరచి పెట్టగా ప్రజాప్రతినిధులతో సహా పలువురు ఆమె భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించారు. కాగా సోమవారం గ్రామంలో వీరమ్మ మృతదేహాన్ని డప్పు చప్పుళ్ల మధ్య గ్రామంలో ఊరేగిస్తూ స్మశానవాటికకు తరలిం చారు. గ్రామస్తుల కన్నీటి వీడ్కోలు మధ్య అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ గ్రామంలో యాచించి కూడబెట్టు కున్న కొంత మొత్తాన్ని వీరమ్మ తా ను బ్రతికున్న సమయంలోనే గ్రామ పెద్దల వద్ద దాచి పెట్టు కుం దని, ఆమె కోరిక ప్రకారం ఆ మొత్తంతో ఆమె దశదిన ఖర్మలు కూడా చేసి మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.




## అధికారులు తమ తీరు మార్చుకోవాలి : తుడుందెబ్బ



కొత్తగూడ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలోని ఆదివాసీ గిరిజనుల సంక్షేమ కోసం ఏర్పాటు చేసిన సమీకృత గిరిజన సంక్షేమ జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ఆదికారుల స్వార్థపూరిత విధానాలను మానుకోవాలని, వారి విధానాలు గిరిజన తెగల అభివృద్ధికి గొడ్డలి పెట్టుగా మారాయని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా ప్రధానకార్యదర్శి ఆలూరి రాజు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో కుంజ నర్సింగారావు ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా గిరిజన సంక్షేమ ఆధికార యంత్రాంగం మొత్తం కూడా కోయ,లంబాడా సామాజిక తెగల పేరిట విభజన అయి జిల్లాలో ఆదివాసీ గిరిజనులను అభివృద్ధికి విఘాతం కల్గిస్తూ అన్నిరకాలుగా ఆదివాసీ గిరిజనులను నిర్లక్ష్యంచేస్తూ ఈ రంగాలపై పూర్తిగా పర్యవేక్షణ చేయకుండా ఇష్టా రీతిగా వ్యవహారించిన తీరు జిల్లాలో కొన సాగుతున్న వైనం కొట్టొచ్చినట్లుగా ఉందని అన్నారు.గతకొంత కాలంగా ఈఎస్ఎస్ పథకం లాంటివి చాలా నిర్లక్ష్యంకు గురి అయినవని ఇందుకు ఆధికారుల కారణమేని జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు,ఆశ్రమ వసతీ గృహాలు జీపీఎస్‌లు ఆధికారుల పర్యవేక్షణ లేక అదోగతి పాలు ఐనాయిని జిల్లా సమీకృతి గిర్జన సంక్షేమ శాఖ కార్యాలయంలో ప్రక్షాళన చేయాలని ప్రధానంగా జిల్లాలోని కొత్తగూడ మహబూబాబాద్ ఏటీడిఓ ల విధినిర్వాహన అద్వానంగా ఉందని ఇక నైనా ఐటీడీఏ ప్రాజెక్టు ఆధికారి చొరవ చూపాలని లేకుంటే మహబూబాబాద్ జిల్లా గిర్జన సంక్షేమ కార్యాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు.సమావేశంలో వజ్జ నానీ,సిద్దబోయిన విక్కీ,వజ్జ ప్రవీణ్,భూర్కా పవన్ తదితరులు ఉన్నారు.

## జూడో యాత్రకు తరళిన కాంగ్రెస్ శ్రేణులు



చెన్నారావుపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జూడో యాత్రకు తరళివెళ్లారు. సమస్యలను ఎత్తిచూపుతూ ప్రజలను చైతన్యవంతం చేసేందుకు గాను పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సోమవారం ములుగు జిల్లా మేడారంలో జైడో పాదయాత్ర చేపట్టారు. ఇందుకు గాను మండల కేంద్రం చెన్నారావుపేటలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ ఆధ్వర్యంలో జెండా ఊపి ఈ యాత్రకు తరళివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రమేష్ బానోతు వీరన్ననాయక్, తోట రాము, వనపర్తి చేరాలు, హంస వీరేంద్రనాథ్, మహేందర్‌రెడ్డి, వజ్జంతి రాజు, రవి పాల్గొన్నారు.

## అంధత్వాన్ని నివారించేందుకే కంటివెలుగు

దుగ్గొండి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



అందత్వం నివారించేందుకు కంటివెలుగు కార్యక్రమమని డాక్టర్ వనమాల అన్నారు. మండలంలోని మల్లంపల్లి గ్రామంలో సోమవారం కంటి వెలుగు ముగింపు కార్యక్రమాం నిర్వహించారు. కంటి పరీక్షలు చేసి కళ్ల జోళ్లను పంపిణి చేశారు. కళ్లను శుభ్రంగా నలకలు రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్ రవీందర్, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆప్తాలిక్ ప్రసన్న జ్యోతి, ఏఎన్ఎం కోమల, పాల్గొన్నారు.

## ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి



కేసముద్రం, ఫి బ్రవరి 6, ప్రభాతవార్త

పెరుగున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను కూడా పెంచాలని ఇఫ్టూ తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ డిమాండ్ చేసారు. వేతనాల పెంపు కొరకు గత ఆరు రోజులుగా రైస్‌మిల్లుల డ్రైవర్లు చేపట్టిన సమ్మెలో భాగంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిల్లు డ్రైవర్ల వేతనాల పెంపు గురించి ఇఫ్టూ ఆధ్వర్యంలో యాజమాన్యాలకు అనేక మార్లు వినతిపత్రాలు ఇచ్చినా వారి నుండి సరైన స్పందన లేదని ఆరోపించారు. మిల్లు కార్మికులకు ఇపు ్పడు ఇస్తున్న వేతనాలతో వారి కుటుంబాలు గడవలేని దుర్భర పరిస్థితులు ఉన్నాయని, యాజమాన్యాలు వెంటనే కార్మికులతో చర్చలు జరిపి వారికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. యాజమాన్యాలు పట్టింపులకు పోయి కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించకుండా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం పారిశ్రామిక శాంతి కొనసాగేలా చూడాల్సిన భాధ్యత యాజమాన్యాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, రహ్మాన్, అబీబ్, ఎల్లయ్యా, రమేష్, యాకుబ్‌పాషా, నవీన్, రవి, రఫి, వెంకన్న, శేఖర్, మహేష్, వీరన్న, హనుమంతు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం

కేసముద్రం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం తన తాజా బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం చేసే విధంగా నిధులు కేటాయించిందని ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎస్ఎ స్టాలిన్ ఆరోపించారు. మొత్తం ప్రదిపాదిత బడ్జెట్‌లో కేవలం 6.57శాతం మాత్రమే విద్యారంగానికి కేటాయించి ప్రభుత్వ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే పరిస్థితి తెచ్చిందన్నారు. వాస్తవానికి బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం కేటాయింపులు చేయాలని అనేక నివేదికలు చెపుతున్నా పాలకులు దీనిని పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2014 నుండి క్రమంగా బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులను తగ్గిస్తూ వస్తున్నదన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం కొరకు కేటాయించిన స్వల్ప నిధులతో సర్కారు బడులు ఎలా బాగుపడతాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి యూనివర్సిటీకి రూ.300 కోట్ల నుండి రూ.వెయ్యికోట్ల వరకు ప్రత్యేక నిధులు వెచ్చించాలని డిమాండ్ చేసారు. విద్యారంగానికి ఈ సంవత్సర బడ్జెట్‌లో జరిపిన కేటాయింపులకై ప్రభుత్వ పునఃపరిశీలన చేసి అధిక నిధులు కేటాయించాలన్నారు.

# ప్రజల ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి

**కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**

ములుగు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : ప్రజల ఆర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, వై.వి గణేష్ లతో కలిసి సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూ సంబంధిత రెవెన్యూ సమస్యలు 10, ఇతర శాఖలకు సంబంధించిన అర్జీలు 1 స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా నిబంధనలమేరకు పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలోని కొమురం భీం ఎస్టీ ఇసుక క్వారీ గ్రామంలో 120 కుటుంబాలలో ఒక కుటుంబం మాత్రమే మ్యాక్స్ సొసైటీ కావాలని కోరుతున్నట్లు తెలిసిందని, రమణక్క పేటలో మరోక క్వారీని మంజూరు చేయవద్దని గ్రామస్తులు దరఖాస్తు చేసుకున్నారు. కల్లెపు రాజయ్య తండ్రి లచ్చయ్య వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామం ఎస్సీ కులస్థుడని 1650 సర్వే నెంబర్ లో మా తాత పేరున 17 గుంటల స్థలం ఉన్నదని అది మా పేరున మార్చాలని దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ములుగు వెలుగు అటెండెన్స్ యాప్‌లో సిబ్బంది ప్రతిరోజు హాజరు నమోదు చేస్తున్నారా లేదా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కూతాటి రమాదేవి, సీఈఓ ప్రసూన రాణి, డిఆర్డిఓ నాగ పద్మజ, ఏటిడిఓ దేశీరాం, డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎం. ప్రకాష్, ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి పి. భాగ్యలక్ష్మీ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎస్. లక్ష్మణ్, టి. రాజ్ కుమారన, ఎల్డీఎం డిసిఓ సర్దార్ సింగ్, డిఈఓ పాణిని, ఉపాధి కల్పన అధికారి కుమారస్వామి, ఎస్సీ కార్పోరేషన్ అధికారి తుల రవి, డిసిఓఎస్ అరవింద్ రెడ్డి, తదితర జిల్లా అదికారులు ఉన్నారు.



## ఇసుక అక్రమ రవాణా జరుగకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**



ములుగు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త : ములుగు జిల్లాలో ఇసుక అక్రమ రవాణ జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ ప్రతిపాదించిన ఇసుక రీచ్‌లను వాజేడు మండలం 3, వెంకటాపురం మండలం 7, ఇసుక రీచ్‌లను తెలంగాణ మైనింగ్ రూల్స్ ప్రకారం డిఎల్‌ఎసి ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులనను జాయింట్ ఇన్స్‌పెక్షన్ చేసి త్వరితగతిన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఇసుక పర్మిషన్ వివరాలను అటవీశాఖ వారికి పంపి వారి నుండి క్లియరెన్స్ సూచవచనలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ కిష్ట గౌడ్, జిలాలన మైనింగ్ ఏడి రామాచారి, టిఎస్ఎండిసిపిఓ ఎల్లయ్య, డిసిఓ సర్దార్ సింగ్, జిల్లా భగర్భ జలవనరుల శాఖ అధికారి ఎం. శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరిండెంట్ విశ్వప్రసాద్, ఇరిగేషన్ ఏఈ ఈ. శ్రీనివాస రావు, తహసీల్దార్లు శ్రీనివాస్, సంజీవ, లక్ష్మణ్, వెంకటస్వామి, నాగరాజు, పీసా కో ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును సన్మానించిన ఎర్రబెల్లి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: ఆర్థిక శాఖ మంత్రిగా నాల్గవ సారి తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా ఆర్థిక వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును అసెంబ్లీలో ఆయన ఛాంబర్లో కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గువ్వల బాలరాజు, శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, అబ్రహం, ఆర్థిక శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణరావు, తదితరులు ఉన్నారు.

## ఆర్థిక శాఖ మంత్రిని కలిసిన చీఫ్‌విప్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: 2,90,396 కోట్ల తో తెలంగాణ బడ్జెట్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను శాసన సభలో విజయ వంతంగా ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావును రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.

## ఎన్ఫోర్స్‌మెంట్ టీంలతో అనధికార నిర్మాణాల తొలగింపు

**-సిటీ ప్లానర్ వెంకన్న**



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్ బల్దియా పరిధిలోని 14వ డివిజన్ దేశాయిపేట్ ప్రాంతంలో అనధికారికంగా నిర్మించిన ఏసీ షెడ్, కాంపౌండ్ వాల్‌ను జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ బృందం ఆధ్వర్యంలో బల్దియా డీఆర్ఎఫ్ టీం అట్టి నిర్మాణాలను సోమవారం తొలగించడం జరిగింది. అనధికారికంగా స్థలాలను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకొని, క్రిమినల్‌కేసు నమోదు చేసి అట్టి అక్రమ నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు. టీఎస్‌బీపాస్ ద్వారా అనుమతి పొందిన తర్వాత మంజూరు చేసిన ప్లాన్ (నక్షా) ప్రకారమే ఎలాంటి అతిక్రమణలు లేకుండా భవనాలు నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పోలీస్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పంచాయితీ రాజ్, బల్దియా అధికారులు, డీఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై పరిష్కారం కోసం విన్నవించుకునేందుకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లు ఈ ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించి దరఖాస్తుదారులకు తెలియపరచాలన్నారు. పెండింగ్ దరఖాస్తులపై జిల్లా అధికారులకు సూచనలు చేస్తూ తమ పరిధిలో లేని దరఖాస్తుకు పరిష్కారం దిశగా వారికి సూచనలు ఇవ్వాలన్నారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో అధికంగా రెవెన్యూశాఖకు చెందిన 30దరఖాస్తులు రాగా, వివిధ డిపార్ట్‌మెంట్ల వారిగా మొత్తం 50దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సురి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి రూ. 53 కోట్లు మంజూరి



నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త నర్సంపేట డివిజన్‌లోని పలు గ్రామాలలో 97.09 కిలో మీటర్ల పొడవు గల బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూపాయలు 53 కోట్లు మంజూరి అయినట్లు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ, ఎస్‌డీఎఫ్ నిధుల నుండి జీవో నెంబర్ 189, 29, 203ల ద్వారా ఈ నిధులను మంజూరి చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో డివిజన్‌లోని మారుమూలల్లో ఉన్న గిరిజన తండాలు గూడెలను అభివృద్ది చేయుటకు రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. నెక్కొండ మండలానికి 35 కిలో మీటర్ల పొడవు గల రోడ్ల నిర్మాణానికి రూ.22కోట్ల 8లక్షలు, ఖానాపురం మండలానికి 13 కిలోల మీటర్ల రోడ్ల నిర్మాణానికి రూ.9లక్షలు, నర్సంపేట రూరల్ గ్రామాలకు 5.110 కిలో మీటర్ల నిర్మాణానికి రూ.3.5 కోట్లు, నల్లబెల్లి మండలానికి 5.140 కిలో మీటర్ల నిర్మాణానికి రూపాయలు 3కోట్ల 40లక్షలు చెన్నారావుపేట మండలానికి 14.160 కిలో మీటర్ల రోడ్డును నిర్మించడానికి రూపాయలు 5 కోట్ల 80లక్షలు అదేవిధంగా దుగ్గొండి మండలం వెంకటాపురం నుంచి మంగళితండా వరకు 1.5 కిలో మీటర్ల రోడ్డు నిర్మించడానికి రూపాయలు 53లక్షలు కేటాయించనున్నట్లు తెలిపారు.

## బాల్‌బ్యాడ్మింటన్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైన అంజలి



జఫర్‌గడ్, ఫిబ్రవరి6 ప్రభాతవార్త : మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కూనూరులో పదవ తరగతి చదువుతున్న మద్ది అంజలి రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైందని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం హన్మకొండలోని జవహర్ లాల్‌నెహ్రూస్టేడియంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎన్నికైందని తెలిపారు. ఈనెల 11, 12తేదీల్లో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు.అంజలి ఎన్నికపట్ల పీఈటీ యాదగిరిని అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రమేష్‌బాబు, చంద్రమోహన్,రవి, రాజేందర్, గిరిజ, అనిల్‌కుమార్, సిరాజుద్దీన్, వేణుగోపాల్, కరుణశ్రీ, శంకర్, ఉమా అభినందించారు.